
Truth of News
# సూర్య వాస్తవం
RNI NO : APTEL/25/A0239
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్




IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 30 | మంగళవారం 24 జూన్ 2025 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

# స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047 లక్ష్యం

- ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు...
- అదే రోజున ఆటోడ్రైవర్లకు ఆర్థికసాయం
- ఏడాది పాలన పూర్తి కార్యక్రమంలో సీఎం చంద్రబాబు
- అమరావతిలో కూటమి ప్రభుత్వ 'సుపరిపాలనలో తొలి అడుగు'
- గత వైసీపీ ప్రభుత్వ విధానాల వల్ల రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని విమర్శ

**అమరావతి- సూర్యవాస్తవం, జూన్ 23**

డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అధికారంలో ఉంటే రాష్ట్రం ఎలా అభివృద్ధి చెందుతుందో ఏడాది కాలంలోనే చేసి చూపించామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అమరావతిలో కూటమి ప్రభుత్వం 'సుపరిపాలనలో తొలి అడుగు' పేరిట నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఊహించిన దానికంటే ఎక్కువగానే పనులు చేశామని, స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047ను లక్ష్యంగా నిర్దేశించుకున్నామని తెలిపారు. నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించిన అనుభవంతో, ప్రతిసారీ సమర్ధవంతమైన, సుపరిపాలన అందించానని గుర్తుచేశారు.

**గత ప్రభుత్వ విధానాలతో రాష్ట్రానికి తీవ్ర నష్టం**

ముఖ్యమంత్రి చంద్రబాబు గత వైసీపీ ప్రభుత్వ విధానాలపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. వారి అసమర్థ పాలన వల్ల రాష్ట్ర అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని, పెట్టుబడిదారుల్లో విశ్వాసం దెబ్బతిన్నదని ఆరోపించారు. మూడు రాజధానుల ప్రతిపాదనతో రాష్ట్ర ప్రగతి ఆగిపోయిందని, ఈ 'మూడు ముక్కలాట'తో రాష్ట్రానికి రాజధాని లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని, వైసీపీ హయాంలో నిధులు పక్కదారి పట్టి దుర్వినియోగం అయ్యాయని విమర్శించారు.


**అధికారంలోకి రాగానే కీలక నిర్ణయాలు, సంక్షేమానికి పెద్దపీట**

తాము అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ వంటి కీలక దస్త్రాలపైసంతకాలు చేశామని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 213 అన్న క్యాంటీన్ల ద్వారా కేవలం 5 రూపాయలకే భోజనం అందిస్తున్నామని చెప్పారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు - మిగతా 2లో..



### ఐదేళ్లలో సాధించలేనిది
## ఏడాదిలో సాధించాం

- మంత్రి నారా లోకేశ్
- కూటమి పాలనకు ఏడాది పూర్తి
- అమరావతిలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన ప్రత్యేక కార్యక్రమం
- హాజరైన కూటమి పెద్దలు
- ఏపీలో గెలిచింది కూటమి కాదు... ప్రజలు అంటూ లోకేశ్ స్పీచ్



**అమరావతి- సూర్యవాస్తవం, జూన్ 23**

జూన్ 4... రాష్ట్ర చరిత్రను మార్చిన రోజు, ప్రజాస్వామ్యం గెలిచిన రోజు... బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగం గొప్పతనం ఏంటో మరోసారి తెలిసిన రోజు అని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. కూటమి పాలనకు ఏడాది నిండిన సందర్భంగా 'సుపరిపాలనలో తొలి అడుగు' పేరిట రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో లోకేశ్ ప్రసంగించారు. అందరూ కూటమి గెలిచింది, టీడీపీ గెలిచింది, జనసేన గెలిచింది, బీజేపీ గెలిచింది

### ఏపీ ఆర్థిక వ్యవస్థను
## గాడిలో పెడుతున్న చంద్రబాబు

- కూటమి అధికారంలోకి రాకపోయి ఉంటే... ఏపీ ఏమైపోయేదో ఆలోచించడానికే భయం వేస్తోంది
- గత వైసీపీ పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారన్న పవన్
- అరాచకాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
- ఆర్థిక వ్యవస్థను చంద్రబాబు గాడిలో పెడుతున్నారన్న డిప్యూటీ సీఎం
- రాష్ట్రానికి మోదీ పూర్తి అండగా నిలుస్తున్నారని వ్యాఖ్య
- ఏడాది కాలంలో రాష్ట్రానికి రూ.4 లక్షల కోట్ల పెట్టుబడులు



**అమరావతి- సూర్యవాస్తవం, జూన్ 23**

కూటమి ప్రభుత్వం ఏర్పడి విజయవంతంగా ఏడాది పాలన పూర్తి చేసుకుందని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. రాష్ట్ర శ్రేయస్సే తన ప్రథమ ప్రాధాన్యమని, 2019లో అధికారంలోకి వచ్చిన గత ప్రభుత్వం విధ్వంసకర పాలన సాగించిందని ఆయన విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన 'సుపరిపాలనలో తొలి అడుగు' అనే - మిగతా 2లో..



## కేంద్రం నుంచి రావాల్సిన నిధులను సాధిస్తాం

- మేనిఫెస్టో హామీలన్నీ నెరవేరుస్తామన్న పురందేశ్వరి
- అవినీతి రహిత, పారదర్శక పాలన అందిస్తామని స్పష్టీకరణ
- అమరావతి రైతులకు అండగా ఉంటామని వెల్లడి 2లో



## బీజేపీని ఢీకొనే దమ్ము కాంగ్రెస్‌కు మాత్రమే ఉంది

- హామీల అమలులో కూటమి సర్కార్ విఫలమైందన్న షర్మిల
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాడేది కాంగ్రెస్ పార్టీయేనని వ్యాఖ్య
- రాష్ట్రానికి ప్రత్యేక హోదా, పోలవరం పూర్తి కావాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్న షర్మిల 2లో

### అనంతపురం యోగాంధ్ర కార్యక్రమానికి
## వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు

**అమరావతిలోముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ..**

**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూన్ 23 :** యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈనెల 14వ తేదీన అనంతపురం నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో అత్యధిక సంఖ్యలో దివ్యాంగులతో నిర్వహించిన యోగా కార్యక్రమానికి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, లండన్ నందు చోటు లభించింది. జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున దివ్యాంగులతో యోగా కార్యక్రమం నిర్వహించారు. భారతదేశం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనంతపురం జిల్లాలో 2025 జూన్ 14న యోగాంధ్ర 2025 బ్యానర్ కింద, ఒక గంటలోపు అత్యధిక సంఖ్యలో



వికలాంగులు పాల్గొన్న యోగా సెషన్‌లో చేర్చబడింది. ఇందుకు సంబంధించి సోమవారం - మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

# ఏపీ ఆర్థిక వ్యవస్థను
# గాడిలో పెడుతున్న చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు.

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రజలు అనేక కష్టనష్టాలకు గురయ్యారని పవన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆ సమయంలో అధికారులు కూడా భయంతో విధులు నిర్వర్తించాల్సి వచ్చిందని, చివరికి నాటి ప్రతిపక్ష నేత చంద్రబాబుని సైతం పలు రకాలుగా వేధించారని ఆయన గుర్తుచేశారు. "వైసీపీ పాలన చూసిన తర్వాత, ఆంధ్రప్రదేశ్‌కు అసలు భవిష్యత్తు ఉంటుందా అనే సందేహం కలిగింది. ఒకవేళ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకపోయి ఉంటే రాష్ట్ర పరిస్థితి ఏమై ఉండేదో ఊహించడానికే భయంగా ఉంది. మాతో పాటు మా కుటుంబ సభ్యులను కూడా తీవ్ర ఇబ్బందులకు గురిచేశారు" అని పవన్ కల్యాణ్ అన్నారు. ప్రజలకు సుపరిపాలన అందించాలనే ఏకైక లక్ష్యంతో తామందరం కూటమిగా ఏర్పడి ముందుకు వచ్చామని ఆయన స్పష్టం చేశారు. తమ పోరాటాన్ని ప్రజలు గుర్తించి, ఎన్నికల్లో అఖండ మెజారిటీతో ఆశీర్వదించారని తెలిపారు. ప్రధాని మోదీ రాష్ట్రానికి అన్ని విధాలా అండగా నిలుస్తున్నారని, ముఖ్యమంత్రి చంద్రబాబు కుప్పకూలిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిలో పెట్టేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారని పవన్ కొనియాడారు. "ఈ ఏడాది కాలంలోనే రాష్ట్రానికి రూ.4 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులను ఆకర్షించ గలిగాం. గత వైసీపీ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను పక్కదారి పట్టించింది. మేము గ్రామపంచాయతీలకు కేటాయించే నిధులను గణనీయంగా పెంచాం. 'పల్లెపండగ' కార్యక్రమం ద్వారా గ్రామీణ రహదారుల అభివృద్ధికి బాటలు వేశాం" అని ఆయన వివరించారు. అధికారంలో ఉన్నప్పుడు వైసీపీ నేతలు సాగించిన అరాచకాలను, ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ఇంకా కొనసాగిస్తున్నారని పవన్ మండిపడ్డారు. "గొంతులు కోస్తామంటూ బెదిరింపులకు పాల్పడితే, తాటాకు చప్పుళ్లకు భయపడే ప్రసక్తే లేదు. వైసీపీకి కనీసం ప్రతిపక్షానికి అవసరమైన సంఖ్యా బలం కూడా లేదు. అయినా వారి వైఖరిలో ఎలాంటి మార్పు రావడం లేదు" అని ఆయన విమర్శించారు. శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో ప్రభుత్వం ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించబోదని స్పష్టం చేశారు. "మేము చట్టానికి లోబడి వ్యవహరించాలి కాబట్టి సంయమనంతో ఉంటున్నాం. ఎన్నో అవమానాలు, దెబ్బలు తిని ఈ స్థాయికి చేరుకున్నాం. ఎవరైనా పిచ్చివేషాలు వేసి, ప్రజల్లో భయాందోళనలు సృష్టించాలని చూస్తే ఉపేక్షించేది లేదు. అలాంటి వారిని తొక్కి నారతీస్తాం" అని పవన్ కల్యాణ్ తీవ్రంగా హెచ్చరించారు.

## కేంద్రం నుంచి రావాల్సిన
## నిధులను సాధిస్తాం

**అమరావతి- సూర్యవాస్తవం, జూన్ 23**

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే ప్రభుత్వం ప్రజలకు సుపరిపాలన అందించడమే లక్ష్యంగా పనిచేస్తుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి స్పష్టం చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తామని, అవినీతికి ఏమాత్రం తావులేని పారదర్శక పాలన అందిస్తామని ఆమె తెలిపారు. విజయవాడలో జరిగిన 'సుపరిపాలనలో తొలి అడుగు' పేరిట నిర్వహించిన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎన్డీయే ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తుందని పురందేశ్వరి తెలిపారు. "అమరావతి రైతులకు మేం అండగా ఉంటాం. వారికి ఇవ్వాల్సిన పరిహారం అందజేసి న్యాయం చేస్తాం" అని ఆమె భరోసా ఇచ్చారు. పోలవరం ప్రాజెక్టును పూర్తిచేయడం తమ ప్రభుత్వ ప్రాధాన్యత అని, కేంద్రం నుంచి రావాల్సిన నిధులను సాధిస్తామని చెప్పారు. విశాఖపట్నం నగరాన్ని ఆర్థిక రాజధానిగా, ఐటీ హబ్‌గా తీర్చిదిద్దుతామని, పారిశ్రామిక అభివృద్ధికి కృషి చేస్తామని పురందేశ్వరి పేర్కొన్నారు. రాష్ట్ర యువతకు ఇచ్చిన మాట ప్రకారం త్వరలోనే ఉద్యోగాల భర్తీకి క్యాలెండర్ విడుదల చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంపై పురందేశ్వరి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. "గత ఐదేళ్లలో రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడింది. విధ్వంసకర పాలనతో రాష్ట్రాన్ని రూ.13 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టారు" అని ఆమె ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై త్వరలోనే శ్వేతపత్రం విడుదల చేసి వాస్తవాలను ప్రజల ముందు ఉంచుతామని వెల్లడించారు. శాంతిభద్రతల పరిరక్షణకు తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని, గత పాలనలో పెరిగిపోయిన గంజాయి, డ్రగ్స్, భూకబ్జాలు, మహిళలపై దాడులు వంటి అరాచకాలకు అడ్డుకట్ట వేస్తామని స్పష్టం చేశారు. ఇసుక, మద్యం, గనుల పేరుతో జరిగిన దోపిడీకి చరమగీతం పాడతామన్నారు. పోలవరం డయాఫ్రం వాల్ దెబ్బతినడానికి గత ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని విమర్శించారు. వాలంటీర్ వ్యవస్థను పార్టీ కార్యక్రమాలకు వాడుకున్నారని ఆరోపించారు. అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పురందేశ్వరి సూచించారు. "ఎన్డీయే ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడదు. కానీ, తప్పు చేసిన అధికారులు ఎవరైనా చట్టం నుంచి తప్పించుకోలేరు, వారు మూల్యం చెల్లించుకోక తప్పదు" అని హెచ్చరించారు. అమరావతి శాసన రాజధానిగా కొనసాగుతుందని, అదే సమయంలో కర్నూలు, విశాఖపట్నం ప్రాంతాలను ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తామని ఆమె స్పష్టం చేశారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధే ధ్యేయంగా ఎన్డీయే ప్రభుత్వం పనిచేస్తుందని పురందేశ్వరి పునరుద్ఘాటించారు.

## అనంతపురం యోగాంధ్ర కార్యక్రమానికి
## వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు

(మొదటి పేజీ తరువాయి)

సాయంత్రం అమరావతిలోని విజయవాడ వేదికగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జిల్లా ఎస్పీ పి.జగదీష్ లు సర్టిఫికేట్ ఆయుష్ విభాగం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, అనంతపురం పేరుతో వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, లండన్ వారు అందజేసిన పత్రాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర హోంశాఖ మంత్రి అనిత, రాష్ట్ర వైద్య శాఖ మంత్రి వై.సత్య కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047 లక్ష్యం



(మొదటి పేజీ తరువాయి)

ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని, అదే రోజున ఆటో డ్రైవర్లకు కూడా ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. 'తల్లికి వందనం' పథకం హామీని నిలబెట్టుకున్నామని, అడ్మిషన్లు పూర్తయిన తర్వాత ఒకటో తరగతి నుంచి ఇంటర్ విద్యార్థులకు కూడా ఈ పథకాన్ని వర్తింపజేస్తామని ప్రకటించారు. రైతులకు 90 శాతం రాయితీతో డ్రిప్ పరికరాలు అందజేస్తున్నామని తెలిపారు.

**శాంతిభద్రతలు, అభివృద్ధి పనులు**

రాయలసీమలో ముఠా తగాదాలను పూర్తిగా అరికట్టామని, గంజాయి సాగును సమూలంగా నిర్మూలించామని చంద్రబాబు స్పష్టం చేశారు. రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అమరావతి నిర్మాణ పనులను తిరిగి పట్టాలెక్కించామని, మూడేళ్లలో పూర్తి చేసి ప్రధాని మోదీని ప్రారంభోత్సవానికి ఆహ్వానిస్తామని అన్నారు. పోలవరం ప్రాజెక్టుకు రూ.12,500 కోట్లు కేటాయించారని, విశాఖ రైల్వే జోన్ పనులు కూడా పురోగతిలో ఉన్నాయని తెలిపారు. రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడిదారులను ప్రోత్సహిస్తున్నామని, ఇప్పటివరకు 31 పారిశ్రామిక పాలసీలను తీసుకొచ్చామని పేర్కొన్నారు.

**స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 మా లక్ష్యం**

స్వర్ణాంధ్ర-2047 లక్ష్య సాధనే ధ్యేయంగా పని చేస్తున్నామని చంద్రబాబు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర తలసరి ఆదాయం రూ.2.6 లక్షలుగా ఉందని, 2047 నాటికి దీనిని రూ.55 లక్షలకు పెంచడమే లక్ష్యమని నిర్దేశించారు. రాష్ట్ర జీఎస్‌డీపీ పెరిగితే నిరంతరాయంగా రెవెన్యూ వృద్ధి చెందుతుందని, 2029 నాటికి తలసరి ఆదాయం, జీఎస్‌డీపీ గణనీయంగా పెరగాలని ఆకాంక్షించారు.

ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి, ఈ లక్ష్య సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పీ-4 (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్స్ పార్టనర్‌షిప్) కార్యక్రమాన్ని ఉద్యమ స్ఫూర్తితో ముందుకు తీసుకెళ్లాలని కోరారు. తెలివితేటలను ఆచరణలో పెట్టినప్పుడే అద్భుతాలు ఆవిష్కృతమవుతాయని స్పష్టం చేశారు.

## ఐదేళ్లలో సాధించలేనిది
## ఏడాదిలో సాధించాం

(మొదటి పేజీ తరువాయి)

అంటున్నారు... గెలిచింది కూటమి కాదు గెలిచింది ప్రజలు అని స్పష్టం చేశారు. 94 శాతం స్ట్రైక్ రేట్.. 175కి 164 స్థానాలులతో ప్రజలు రికార్డులు బద్దలు కొట్టారు... చరిత్రను తిరగ రాశారు... ఇది ప్రజా విజయం అని లోకేశ్ అన్నారు.

**చేయాల్సింది చాలా ఉంది!**

వాళ్లు ఐదేళ్లలో సాధించలేనిది మనం ఏడాదిలో సాధించాం. అన్ని సమస్యలు పరిష్కరించేసాం అని నేను చెప్పడం లేదు. ఇంకా చెయ్యాల్సింది ఎంతో ఉంది. గత ప్రభుత్వానికి వెయ్యి రూపాయల పెన్షన్ పెంచడానికి ఐదేళ్లు పట్టింది. మన చంద్రన్న కేవలం ఒకే ఒక్క సంతకంతో పెన్షన్ వెయ్యి రూపాయలు పెంచారు. దేశంలో ఏ రాష్ట్రము 4 వేల పెన్షన్ ఇవ్వడం లేదు. దివ్యాంగులకు 6 వేలు, పూర్తిగా బెడ్ కే పరిమితం అయితే 15 వేలు ఇస్తున్నాం. 67,27,164 మంది విద్యార్థులకు తల్లికి వందనం అమలు చేసాం. 8745 కోట్లు తల్లుల ఖాతాల్లో వేసాం. మొదటి తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం లో చేరే విద్యార్థులకు త్వరలోనే పథకాన్ని అమలు చేస్తాం.

**అరాచకపాలనపై తిరుగుబాటు... ప్రజలకు స్వేచ్ఛ**

ఐదేళ్లు అరాచక పాలన సాగింది. ప్రశ్నిస్తే లాఠీ దెబ్బలు, కేసులు, అరెస్టులు. విధ్వంస పాలన పై ప్రజలు తిరగబడి ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్నారు. సుపరిపాలనలో మనం తొలి అడుగు వేసాం. ఐదేళ్లు రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన వారు ప్రజా ప్రభుత్వం ఏడాదిలో ఏం సాధించింది అని అడుగుతున్నారు. నేను వారికి సూటిగా సమాధానం చెప్పాలి అనుకుంటున్నా. ప్రజా ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు ప్రశాంతత వచ్చింది. ప్రజా ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజల మొఖంలో చిరునవ్వు వచ్చింది. ప్రజా సంఘాలకు ప్రశ్నించే హక్కు వచ్చింది. నియంత పాలన నుండి ప్రజలకు స్వాతంత్ర్యం వచ్చింది.

**ఆగస్టు 15 నుంచి మహిళలకు ఫ్రీ బస్**

గత ప్రభుత్వం పేదవారి ఆకలి తీర్చే అన్న క్యాంటిన్లు మూసేసారు. ప్రజా ప్రభుత్వం 203 అన్న క్యాంటిన్లు తిరిగి ప్రారంభించింది. దీపం పథకం ద్వారా కోటి సిలిండర్లు ఉచితంగా మహిళలకు అందజేశాం. గత ప్రభుత్వం ఒక్క డిఎస్సి పోస్టు కూడా భర్తీ చెయ్యలేదు. ప్రజా ప్రభుత్వం 16,347 ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేస్తూ మెగా డిఎస్సి నిర్వహిస్తున్నాం. త్వరలోనే అన్నదాత సుఖీభవ, ఆగస్టు 15న మహిళలకు ఫ్రీగా బస్సు ప్రయాణం అమలుచేస్తాం. గత పాలకులు ప్రజల ఆస్తులు కొట్టేయడానికి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకొస్తే దానిని మన ప్రజా ప్రభుత్వం రద్దు చేసింది. గత ప్రభుత్వం చెత్త మీద పన్ను వేస్తే మన ప్రజా ప్రభుత్వం చెత్త పన్ను ఎత్తేసింది.

**పేదరికంలేని సమాజం బాబు లక్ష్యం**

పేదరికం లేని సమాజం చూడాలనేది చంద్రబాబు గారి లక్ష్యం. పీ4 కాన్సెప్ట్ తీసుకొచ్చారు. సమాజానికి ఎంతో కొంత తిరిగి ఇవ్వడమే పీ4. బంగారు కుటుంబాలకు చేయూత అందిస్తున్న మార్గదర్శులకు నా ధన్యవాదాలు. పవనన్న ఆధ్వర్యంలో పంచాయతీలకు స్వాతంత్ర్యం వచ్చింది. పంచాయితీలకు వెయ్యి కోట్లు నిధులు విడుదల చేసాం. రైతుల నుండి 56 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాం, 13,600 కోట్లు చెల్లించాం. గత ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లలో పెట్టిన 1700 కోట్ల బకాయిలు కూడా మనమే తీర్చాము. పొగాకు, మిర్చి, కోకో రైతులకు మద్దతు ధర ఇచ్చి ఆదుకుంటుంది ప్రజా ప్రభుత్వం.

**డబుల్ ఇంజన్ సర్కార్ పవర్!**

డబుల్ ఇంజిన్ సర్కార్ మన పవర్. ప్రధాని నరేంద్ర మోదీ గారు రాష్ట్రం అడిగిన ప్రతి కోరిక తీరుస్తున్నారు. గత ప్రభుత్వం నాశనం చేయాలనుకున్న అమరావతిని డబుల్ స్పీడ్ తో పట్టాలెక్కించాం, 60వేల కోట్ల విలువైన పనులు ప్రారంభించాం. రాజధానికి 15వేల కోట్లు, పోలవరానికి 12వేల కోట్లు ఇచ్చారు ఏడాదిలోనే పోలవరం పనులు 8శాతం పూర్తి చేశాం, విశాఖ స్టీల్ ప్లాంట్ కి 11,500 కోట్లు సాయం అందించారు. ఓర్వకల్లు, కొప్పర్తి నోడ్ ల అభివృద్ధికి 5వేలకోట్లు ప్రకటించారు. విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుకు సహకరించారు. కర్నూలు లో హై కోర్టు బెంచ్ ఏర్పాటు కు సహకరిస్తున్నారు. ఐదేళ్ల లో గత ప్రభుత్వం సాధించలేనివి ప్రజా ప్రభుత్వం ఏడాదిలో సాధించింది. డబుల్ ఇంజన్ సర్కారు వల్లే ఇవన్నీ సాధ్యమయ్యాయి.

**విద్యాశాఖలో సంస్కరణలు**

విద్యా శాఖ మంత్రిని నా శాఖ లో సంస్కరణలు తెస్తున్నా. రాజకీయాలకు అతీతంగా విద్య వ్యవస్థ ఉండాలనేది ప్రజా ప్రభుత్వం లక్ష్యం. గత పాలనలో ఫోటోలు రంగుల పిచ్చి మీరంతా చూసారు. యూనిఫామ్ దగ్గర నుండి చిక్కీ వరకూ పార్టీ రంగులు, ఫోటోలు. ఫీజు రీయింబర్స్మెంట్ నుండి చిక్కీల వరకూ 6500 కోట్ల బకాయిలు నా నెత్తి మీద పోయారు.

బకాయిలన్నీ క్రమ పద్ధతిలో చెల్లిస్తున్నాం. మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ గారి పేరు పెట్టాం. స్టూడెంట్ కిట్ కి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి పేరు పెట్టాం. గత ప్రభుత్వ పాలనలో 1200 స్కూళ్లు వన్ క్లాస్ ... వన్ టీచర్ ఉంటే ఇప్పుడు 9800 స్కూల్స్ లో వన్ క్లాస్... వన్ టీచర్ పెంచాం.

- హామీల అమలులో కూటమి సర్కార్ విఫలమైందన్న షర్మిల
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాడేది కాంగ్రెస్ పార్టీయేనని వ్యాఖ్య
- రాష్ట్రానికి ప్రత్యేక హోదా, పోలవరం పూర్తి కావాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్న షర్మిల

## బీజేపీని ఢీకొనే దమ్ము
## కాంగ్రెస్‌కు మాత్రమే ఉంది

**అమరావతి- సూర్యవాస్తవం, జూన్ 23**

కూటమి ప్రభుత్వంపై రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల తీవ్ర స్థాయి లో విమర్శలు గుప్పించారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆమె ఆరోపించారు. తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలతో జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న అనంతరం, ఈ మేరకు తన అభిప్రాయాలను సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు.

ప్రభుత్వ అసమర్థ పాలనను ప్రశ్నించే ధైర్యం కేవలం కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందని షర్మిల పేర్కొన్నారు. "రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం హామీల అమలులో ఘోరంగా వైఫల్యం చెందింది. ప్రభుత్వ అసమర్థత పాలనపై గొంతు ఎత్తే ధైర్యం ఒక్క కాంగ్రెస్ పార్టీకే ఉంది" అని ఆమె తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. కేంద్రంలోని బీజేపీని ఎదుర్కొనే సత్తా కూడా కాంగ్రెస్ పార్టీకే ఉందని ఆమె వ్యాఖ్యానించారు. విభజన హామీల అమలు, రాజధాని నిర్మాణం, రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధన, పోలవరం ప్రాజెక్టు పూర్తి కావడం వంటి కీలక అంశాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే సాధ్యమవుతాయని షర్మిల అన్నారు. "విభజన హామీలు నెరవేరాలన్నా, రాజధాని కట్టాలన్నా, రాష్ట్రానికి ప్రత్యేక హోదా రావాలన్నా, పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేయాలన్నా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే సాధ్యమవుతుంది" అని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు ఆమె దిశానిర్దేశం చేశారు. పార్టీలో సహజంగా ఉండే చిన్న చిన్న విభేదాలను పక్కనపెట్టి, ప్రజా సమస్యలపై అందరూ కలిసికట్టుగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని ఆమె స్పష్టం చేశారు.

# సంపాదకీయం

## కోట్లు ఖర్చు చేస్తున్నా....
## ఫలితం శూన్యం



ప్రభుత్వ బడి పటిష్టత అంటే పిల్లలకు విద్యనందించడమే కాదు వారిని పేదరికం నుంచి దూరం చేయడం' అని అమర్త్యసేన్ ఉవాచ. ప్రభుత్వ విద్యను బలోపేతం చేస్తున్నట్లు ప్రభుత్వాలు ప్రకటిస్తున్నాయి. ఇందుకోసం దేశవ్యాప్తంగా వేలకోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి అందుకు విరుద్ధంగా ఉంది. గత ఐదేళ్ల కాలంలో 20 రాష్ట్రాలలో ప్రభుత్వ పాఠశాలల్లో చేరే వారి సంఖ్య కోటి 30 లక్షలు తగ్గితే? ప్రైవేటు పాఠశాలల్లో చేరే వారి సంఖ్య కోటీ 70 లక్షలకు పెరిగింది. అంటే ప్రభుత్వ విద్య ఎంతటి ప్రమాదంలో ఉందో తెలుసుకోవచ్చు. అయితే ఉచిత బస్సు ప్రయాణానికి మొగ్గు చూపుతున్న ప్రజలు.. ఉచిత పథకాలకు జై కొడుతున్న ప్రజలు.. ఉచిత విద్యకు మాత్రం ఆసక్తి చూపడం లేదు. ఇది అత్యంత ప్రమాదకరం. ప్రభుత్వ విద్యావ్యవస్థను ప్రమాదంలో పెట్టినట్టే. సాధారణంగా ప్రభుత్వ పాఠశాలల్ల ఉచితంగానే విద్య అందిస్తారు. నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉంటారు. శిక్షణ తీసుకొని, మంచి నైపుణ్యం గల వారే ఉపాధ్యాయులుగా ఎంపిక అవుతారు. మధ్యాహ్నం భోజన పథకం, స్కాలర్ షిప్స్, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్కులు? ఇలా ఒక్కటేమిటి అన్ని అందిస్తారు. కానీ ఎందుకో మాత్రం ప్రభుత్వ పాఠశాలల వైపు విద్యార్థులు మొగ్గు చూపడం లేదు. కనీసం అటువైపుగా చూసేందుకు తల్లిదండ్రులు ఆసక్తి చూపడం లేదు. దీనిపై రకరకాల విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ముఖ్యంగా తల్లిదండ్రులు కార్పొరేట్, ప్రైవేటు విద్యా సంస్థల వైపు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు. అక్కడ అయితే మంచి చదువు అందుతుందని వారి ఆశ. వారి భవిష్యత్తుకు గట్టి పునాదులు పడతాయి అన్నది ఒక అభిలాష.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యకు పెద్దపీట వేస్తుంటాయి. లక్షల కోట్లు ఖర్చు పెడుతుంటాయి. దేశవ్యాప్తంగా సర్వ శిక్ష అభియాన్ కోసం లక్షల కోట్లు ఖర్చు పెడుతోంది కేంద్రం. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పని చేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్లో అయితే విద్యార్థుల చదువుకు ప్రోత్సహించేందుకు గత ఆరేళ్లుగా ప్రభుత్వమే నేరుగా నిధులు అందిస్తోంది. తల్లుల ఖాతాల్లో నిధులు జమ చేస్తుంది. అయితే ఇది ఒక్క ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు పరిమితం చేస్తే బాగుండేది. ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సైతం ఈ తరహా సాయం అందిస్తుండడం విశేషం. ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు మెరుగుపడుతున్నాయి. విద్యా బోధన అందుతోంది. అయినా సరే తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల కంటే ప్రైవేటు వైపు ఆసక్తి చూపిస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. ఇలా ప్రైవేటు పాఠశాలల వైపు వెళ్లడంతో చాలా గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలను ఎత్తివేయాల్సిన దౌర్భాగ్య పరిస్థితి నెలకొంది. ఇకనైనా ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతానికి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. మరో వైపు పాఠశాలలు తెరిచి పది రోజులైంది. ఇప్పటి వరకు ఉపాధ్యాయులకు బోధన అప్పగించకుండా ఇతర కార్యక్రమాలను పాఠశాల విద్యాశాఖ కేటాయిస్తోంది. దీంతో బోధన కార్యక్రమంతో పాటు పాఠశాలల్లోని అడ్మిషన్లపై కూడా ఉపాధ్యాయులు దృష్టి సారించలేకపోతున్నారు. వేసవి సెలవులు అనంతరం ఈ నెల 12 నుంచి పాఠశాలలు పున:ప్రారంభమైన విషయం తెలిసిందే. తరగతి గదుల్లో ఉపాధ్యాయులను బోధన పనులకు పరిమితం చేయకుండా ఇతరవి అప్పగిస్తోంది. పాఠశాలలు తెరిచే నాటికి పూర్తి కావాల్సిన ఉపాధ్యాయుల బదిలీలను ఈ నెల 16వ తేదీ వరకు చేసింది. 17 నుంచి 19వ తేదీ వరకు ఎస్ఆర్, ఎల్పిసిల కోసం ఉపాధ్యాయులు ఎంఆర్సిలకు తిరగడం సరిపోయింది. ఇదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమం కోసం ఉపాధ్యాయులను ఉపయోగించింది. పాఠశాలల్లోని విద్యార్థులు, ఉపాధ్యాయులతో రిజిస్ట్రేషన్ చేయించి నిర్దేశించుకున్న 2 కోట్ల లక్ష్యాన్ని చేరుకుంది. ఈ రిజిస్ట్రేషన్ కార్యక్రమమంతా ఉపాధ్యాయులే చేశారు. ఈ నెల 20న యోగా ట్రయల్, 21న యోగా నిర్వహించడంతో తరగతి గదుల్లో బోధించలేని పరిస్థితి నెలకొంది. ఈ నెల 23 నుంచి 28 వరకు ఆరు రోజులపాటు ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులను పాఠశాల విద్యాశాఖ నిర్వహించనుంది. ఆ తర్వాత లీడర్ షిప్తోపాటు మరికొన్ని శిక్షణ కార్యక్రమాలను నిర్వహించనుంది. అనంతరం జులై 5న మెగా పేరెంట్ సమావేశాల కోసం ఉపాధ్యాయులను సన్నద్ధత చేయనుంది. వేసవి సెలవుల్లోనే పూర్తి చేయాల్సిన బదిలీలు, శిక్షణ తరగతులను బడులు జరిగే సమయంలో నిర్వహిస్తూ జూన్ నెలలో ప్రభుత్వ పాఠశాలల్లో బోధనకు విద్యాశాఖ ఆటంకం కలిగిస్తోంది. ఇప్పటికే సుమారు 12 వేల ఏకోపాధ్యాయ పాఠశాలలు ఉన్నాయి. ఈ పాఠశాలల్లోని ఉపాధ్యాయులు శిక్షణ కార్యక్రమాలకు హాజరైతే ఇక్కడ బోధన జరిగే అవకాశం ఉండదని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేటు విద్యాసంస్థల ఫీజు నియంత్రణ చట్టాన్ని రూపొందించాలనే సిఫార్సు కూడా ఉంది. గత బడ్జెట్ సమావేశాలలో ఈ చట్టం ప్రవేశపెడుతున్నట్లు కూడా ప్రచారం జరిగింది. ఏమైందో ఏమో కానీ ఈ బిల్లు చర్చకు రాలేదు. ప్రైవేటు విద్యా సంస్థలు పెట్టి రాజకీయాలలోకి వచ్చిన ప్రజాప్రతినిధులు, ప్రజాప్రతినిధులుగా ఎన్నికై ప్రైవేటు విద్యాసంస్థలను ఏర్పాటు చేసుకుంటున్న ఘనులు ఉన్న రాష్ట్రం మనది. అందుకే ఈ ఫీజులను నియంత్రించే సాహసం చేయరనే అభిప్రాయం కూడా ఉంది. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు సంఘాలుగా ఏర్పడి ప్రభుత్వాలను శాసించే స్థాయికి వెళ్ళాయి!ప్రభుత్వ విద్యను పటిష్ఠం చేయడమే ఈ సమస్యలన్నీటికి పరిష్కారం. పరిస్థితి ఇలాగే కొనసాగితే కొంత కాలానికి ప్రభుత్వ బడులు చరిత్ర పుటల్లోనే మిగిలిపోయే ప్రమాదం ఉంది. విద్యా హక్కు చట్టం స్ఫూర్తితో ప్రభుత్వ విద్య పటిష్ఠం చేసేందుకు, ఫీజుల నియంత్రణ చట్టం అమలుకు ఉద్యమించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

# శాఖల మధ్య సమన్వయ లోపం..

## రేషన్ కార్డుదారులకు శాపం

**విజయవాడ - సూర్యవాస్తవం, జూన్ 23**

ఏపీ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియను ప్రారంభించినా సాంకేతిక కారణాలతో అర్హులైన వారి దరఖాస్తుల్ని సచివాలయాల్లో తిరస్కరిస్తున్నారు. వాట్సాప్లో పౌర సేవల్ని అందించే రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖల సర్వర్లను సచివాలయాలతో అనుసంధానించక పోవడంతో దరఖాస్తుదారులకు చుక్కలు కనిపిస్తున్నాయి.రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్ వారికి గ్రామ వార్డు సచివాలయ శాఖ సర్వర్లు చుక్కలు చూపిస్తున్నాయి.పదేళ్ల క్రితం అమ్మేసిన ఫోర్ వీలర్ ఇప్పటికీ వారి పేరుతోనే ఉన్నట్టు చూపించడం, ఎవరిదో తెలియని కరెంటు కనెక్షన్ ఆధార్ కు లింకు అయ్యి ఉందని చెప్పడం, ఎప్పుడో చేసిన వ్యాపారాలకు జిఎస్టీ రిజిస్ట్రేషన్, ఐటీఆర్ ఫైలింగ్ వంటి అంశాలతో రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వాళ్ళకు చుక్కలు కనిపిస్తున్నాయి.రేషన్ కార్డు దరఖాస్తుల్లో సాంకేతిక అభ్యంతరాలను సరిచేసుకున్నా గ్రామ వార్డు సచివాలయ శాఖ సర్వర్లలో పాత డేటా చూపించడంతో అర్హత ఉన్నా అనర్హులుగా మిగులుతున్నారు. ఏపీలో ప్రభుత్వం ఇటీవల కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులను ఆహ్వానించింది. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది ఈ కార్డుల కోసం అప్లై చేసుకునేందుకు గ్రామ వార్డు సచివాలయాలకు క్యూ కడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధార్ ప్రామాణికంగా రేషన్ కార్డుకు దరఖాస్తులు స్వీకరిస్తోంది.రేషన్ కార్డు పొందాలి అంటే ఒక సంవత్సరం యావరేజ్ విద్యుత్ వినియోగం నెలకు 300 యూనిట్లకు మించకూడదు. పది ఎకరాల లోపు మెట్టభూమి, మూడు ఎకరాల లోపు సాగుకు అనువైన మాగాణి భూమి ఉండొచ్చు. కుటుంబంలోని ఏ ఒక్కరికి ఫోర్ వీలర్ ఉండకూడదు.ఆదాయ పన్ను చెల్లింపుదారులై ఉండకూడదు. పట్టణ ప్రాంతంలో నివసించే ఇల్లు వెయ్యి చదరపు అడుగుల కంటే తక్కువ ఉండాలి.





ఆరు పాయింట్ల ప్రాతిపదికన ఒక వ్యక్తి రేషన్ కార్డు కోసం ఆన్లైన్లో ఆధార్ ద్వారా అప్లై చేసుకున్న వెంటనే సంబంధిత శాఖల సర్వర్ల ద్వారా వారు అర్హులో కాదో తెలుసుకుంటారు. దరఖాస్తుదారుడి ఆధార్ నంబర్ కొట్టగానే ఆ వ్యక్తి, కుటుంబం సగటున నెలకు 300 కంటే తక్కువ యూనిట్ విద్యుత్తును వినియోగిస్తున్నాడా లేదా అన్నది తెలుసుకుంటారు. మున్సిపల్ పన్ను ఆధారంగా వారు నివసిస్తున్న ఇల్లు ఎన్ని చదరపు అడుగుల్లో ఉందనేది స్పష్టంగా తెలుస్తుంది.అయితే ఇక్కడే అసలు చిక్కులు వచ్చి పడుతున్నాయి.


చాలామంది ఆధార్ కు వారికి తెలియకుండానే విద్యుత్ పంపిణీ సంస్థలు లింక్ చేసేశాయి. కొన్ని చోట్ల ఆన్లైన్లో వేరే వారి విద్యుత్ కనెక్షన్లను లింక్ చేయడంతో నెలసరి విద్యుత్ వినియోగం 300 యూనిట్లకు మించి పోతుంది. ఆన్లైన్ పోర్టల్ లో రేషన్ కార్డు దరఖాస్తుదారుడి వివరాలు ఎక్కించిన వెంటనే వారు అర్హులు కాదు అని సర్వర్ చెప్పేస్తుంది. విద్యుత్ వినియోగం 300 యూనిట్లు దాటదని చెబుతున్నా దానికి ఆధార్ డీ లింక్ చేయాల్సిందేనని సచివాలయ సిబ్బంది చెబుతున్నారు.విద్యుత్ కనెక్షన్లను ఆధార్ కార్డుతో లింక్ చేసే క్రమంలో సంబంధం లేని ఆధార్ నంబర్లతో కనెక్షన్లను అనుసంధానించారు. దీంతో అనేక మందికి తమ పేరిట వేరే వారి విద్యుత్ కనెక్షన్లు లింక్ అయి ఉన్నారు అన్న విషయం కూడా తెలియటం లేదు.ఇటీవల నా భర్త చనిపోయారు. నా పేరిట రేషన్ కార్డ్ దరఖాస్తు చేసుకునేందుకు వెళ్లాను. అక్కడ నా ఆధార్ ఎంటర్ చేసి విద్యుత్ వినియోగం ఎక్కువ ఉంది మీరు అర్హులు కాదని చెప్పారు. మాది 300 చదరపు అడుగుల చిన్న ఇల్లు అంత వినియోగం ఉండదు అని చెప్పాను. వారు ఆన్లైన్లో చెక్ చేసి నా భర్త ఆధార్ నెంబర్ కు మా ఇంటి విద్యుత్ కనెక్షన్ తోపాటు మరొక ఇంటి విద్యుత్ కనెక్షన్ కూడా లింక్ అయి ఉందని చెప్పారు. ఆ కనెక్షన్ ఎక్కడిదో అని కనుక్కుంటే మా ఇంటికి సుమారు కిలోమీటర్ దూరంలో ఉండే వేరే వారి ఇంటి కనెక్షన్ అని తెలిసింది.వెంటనే విద్యుత్ శాఖ కార్యాలయానికి వెళ్లి ఫిర్యాదు చేయడంతో నాలుగు రోజులు తర్వాత సమస్య పరిష్కారం అయిందని మాకు చెప్పారు. కానీ ఇప్పటికీ పది రోజులు గడుస్తున్నా గ్రామ వార్డు సచివాలయ సర్వర్లలో మాత్రం మా పేరిట వేరే వారి విద్యుత్ కనెక్షన్ లింక్ అయి ఉన్నట్టు చూపిస్తున్నారు. సచివాలయానికి వెళ్ళిన వాళ్ళు ఏం సమాధానం చెప్పడం లేదు," అని విజయవాడ లోని గుణదల ప్రాంతానికి చెందిన లంక విజయ హిందుస్థాన్ టైమ్స్ కు చెప్పారు.రేషన్ కార్డు దరఖాస్తుదారుల్లో అనేక మంది రవాణా శాఖ (ఆర్టీఏ) సర్వర్ జాబితాలో ఉండటంతో ఇబ్బందులు పడుతున్నారు. వారి పేరిట తమది కానీ ఫోర్ వీలర్ లింక్ అయి ఉండడంతో లబోదిబోమంటున్నారు.

# ప్రాణాలు తీస్తున్న అభిమానం

**గుంటూరు - సూర్యవాస్తవం, జూన్ 23**

జగన్ సత్తెనపల్లి పర్యటనలో అపశృతి జరిగిన సంగతి తెలిసిందే. జగన్ కాన్వాయ్లోని ఓ వాహనం ఢీకొట్టడంతో చెంగయ్య అనే వృద్ధుడు మృతి చెందాడని అంతా భావించారు. అయితే అటువంటిదేమీ లేదని..

గుర్తుతెలియని వాహనం ఢీకొని చెంగయ్య మృతి చెందాడని గుంటూరు ఎస్పీ ప్రకటించారు. రాజకీయ నేతల పట్ల కొందరు విపరీతంగా అభిమానం పెంచుకుంటారు. వారికోసం పరితపిస్తుంటారు. వారిని చూడగానే పూనకాలు వచ్చినట్లు ప్రవర్తిస్తుంటారు. వారి ప్రాపకం కోసం పిచ్చిగా వ్యవహరిస్తుంటారు. ఈ క్రమంలో ప్రాణాల మీదకు తెచ్చుకుంటారు. అలానే ప్రాణాల మీదకు తెచ్చుకున్నాడు చెంగయ్య అనే వైసీపీ కార్యకర్త. మొన్నటికి మొన్న జగన్ సత్తెనపల్లి పర్యటనలో అపశృతి జరిగిన సంగతి తెలిసిందే. జగన్ కాన్వాయ్లోని ఓ వాహనం ఢీకొట్టడంతో చెంగయ్య అనే వృద్ధుడు మృతి చెందాడని అంతా భావించారు. అయితే అటు వంటి దేమీ లేదనిఏగుర్తుతెలియని వాహనం ఢీకొని చెంగయ్య మృతి చెందాడని గుంటూరు ఎస్పీ ప్రకటించారు. దీంతో వివాదం సద్దుమణిగింది. అయితే తాజాగా ఓ వీడియో బయటకు వచ్చింది. నేరుగా జగన్మోహన్ రెడ్డి ప్రయాణిస్తున్న వాహనం చక్రాల కింద ఓ మనిషి నలిగిపోయినట్లు కనిపించింది. దీంతో అది చెంగయ్య అని తెగ ప్రచారం నడుస్తోంది.ఏడాది కిందట చనిపోయిన ఓ కార్యకర్త విగ్రహ ఆవిష్కరణకు సత్తెనపల్లి వెళ్లారు జగన్మోహన్ రెడ్డి.అయితే జగన్ పర్యటనల్లో శాంతి భద్రతలు విఘాతం కలుగుతున్నాయని భావించి పోలీసులు కొన్ని రకాల ఆంక్షలు విధించారు. పరిమిత వాహనాలతో పాటు



100 మందితో విగ్రహ ఆవిష్కరణ చేసుకోవాలని సూచించారు. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా జన సమీకరణ చేశాయి. దాదాపు 6 గంటల పాటు ఆలస్యంగా ప్రారంభమైన జగన్ పర్యటన రెండు కిలోమీటర్ల మేర సాగడానికి.. దాదాపు 6 గంటలకు పైగా పట్టింది.అయితే అదే రోజు గుంటూరు జిల్లా పరిధిలో చంగయ్య అనే వృద్ధుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. జగన్ కాన్వాయ్ లోని వాహనం ఢీ కొట్టి ఆయన మృతి చెందాడని రోజంతా ప్రచారం నడిచింది. అయితే ఆరోజు సాయంత్రానికి గుంటూరు ఎస్పీ దీనిపై క్లారిటీ ఇచ్చారు. చెంగయ్య గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టి చనిపోయారని ఎఫ్ఐఆర్లో నమోదు చేశారు. దీంతో ఈ వివాదం అంతటితో సద్దుమణిగింది అని అంతా భావించారు. కానీ సమీప ప్రాంతాల్లో సీసీటీవీ ఫుటేజీ పరిశీలించిన పోలీసులకు ఆసక్తికర అంశాలు వెలుగులోకి వచ్చాయి.ప్రధాన రహదారి క్రాసింగ్ వద్ద జగన్ కాన్వాయ్ వెళ్తోంది. భారీగా జనాలు గుమిగూడారు. ఈ క్రమంలో ఓవృద్ధుడు జగన్ ప్రయాణిస్తున్న వాహనం చక్రాల కింద పడిపోయాడు. పక్కనే ఉన్న వైసీపీ కార్యకర్తలు కేకలు వేసిన ఎవరూ పట్టించుకోలేదు. దీంతో తీవ్ర గాయాల పాలైన వృద్ధుడును పక్కకు లాగి సపర్యలు చేశారు. ఇంతలో పోలీసులు వచ్చి గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి చెందాడు. అయితే ఈ కేసు విచారణలో భాగంగా పోలీసులు సమీప ప్రాంతాల్లో సిసి ఫుటేజీలను పరిశీలించారు. అయితే జగన్ ప్రయాణించే వాహనం కిందపడి నలిగిపోయిన వ్యక్తి చెంగయ్య అని తేలింది. మరోవైపు ఆ సమయంలో అక్కడ ఉన్న వైసీపీ కార్యకర్తలను పోలీసులు విచారించారు. అసలు ఆ రోజు ఏం జరిగింది అనే దానిపై ఆరా తీశారు. అయితే వృద్ధుడు చంగయ్య జగన్ ప్రయాణించే వాహనం కిందపడి తీవ్ర గాయాల పాలయ్యాడని.. కేకలు వేసినా వాహనం ఆపలేదని సదరు వైసీపీ కార్యకర్తలు పోలీసు విచారణలోతెలిపినట్లు సమాచారం. మొత్తానికైతే జగన్ వాహనం కిందపడి చెంగయ్య మృతి చెందడం రాజకీయ దుమారానికి దారి తీసే అవకాశం ఉంది. దీనిపై ప్రభుత్వం ఎలా స్పందిస్తుంది.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎలా సమర్థించుకుంటుందో చూడాలి. అయితే అభిమానం అనే మాట మూల్యం చెల్లించుకోవడం అంటే చెంగయ్యను గుర్తు చేసుకోవాల్సి ఉంటుంది.

# పవన్ గ్రాఫ్ పెరిగిందా...తగ్గిందా

**ఏలూరు - సూర్యవాస్తవం, జూన్ 23**

సినిమాల్లో పవన్ కల్యాణ్కు తిరుగులేదు. చేసింది తక్కువ సినిమాలయినా చిరంజీవికి మించిన క్రేజ్ వచ్చింది. నిజానికి మెగా స్టార్ చిరంజీవి తమ్ముడిగానే టాలీవుడ్ లోకి కాలుమోపినా తర్వాత పవన్ కల్యాణ్ తనకంటూ లక్షల సంఖ్యలో అభిమానులను సంపాదించుకున్నారు. టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిఇన్ని దశాబ్దాలు గడిచినా ఇమేజ్ ఇసుమంత కూడా చెక్కు చెదరలేదు. పవన్ కల్యాణ్ మూవీ వస్తుందంటే ఫ్యాన్స్ కు పండగే. నిజానికి అభిమానులు దేవుడిగా పవన్ కల్యాణ్ ను కీర్తిస్తుంటారు. చేతులెత్తి మొక్కుతుంటారు. కాళ్ల మీద పడితే చాలు జన్మధన్యమయిపోతుందనుకునే వారు లక్షల్లోనే ఉంటారు. అందుకే రాజకీయాల్లోకి వచ్చినా పవన్ కల్యాణ్ చరిష్మా సినిమాల్లో చెక్కు చెదరలేదు కానీ రాజీకీయాల్లో మాత్రం అది రివర్స్లో ఉంది. అధికారంలోకి రాకముందు పవన్ కల్యాణ్ కు పొలిటికల్ కూడా అనేక మంది అభిమానులుండే వారు. జనం కోసం పనిచేసే నేతగా ఆయన మాటల్లోనూ, చేతల్లోనూ కనిపించడంతో ఆయనను ఒక్కసారి ముఖ్యమంత్రి చేసుకుంటే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని కూడా భావించారు. 2019 ఎన్నికల్లో ఓటమి పాలయినప్పటికీ రాజకీయాలను వదలిపెట్టకుండా, ఒక్కసీటు రాకపోయినా, తాను కూడా పోటీ చేసిన రెండు స్థానాల్లో ఓటమి పాలయినా రెండో రోజునే తేరుకుని బయటకు వచ్చిన పవన్ కల్యాణ్ వైఖరిని చూసి పక్కన



ఉన్న వారే ఆశ్చర్యపోయారు. సాధారణంగా అలాంటి వైఖరి ఎంత సీనియర్ రాజకీయ నేతల్లోనూ కనిపించదుజఅందుకే సినిమాల్లోగానే రాజకీయాల్లోనూ పవన్ కల్యాణ్ కు ప్రాణమిచ్చే అభిమానులు తయారయ్యారు. సామాజికవర్గం పరంగా కావచ్చు. వివిధ పార్టీలకు చెందిన న్యూట్రల్ ఓటర్లు కావచ్చు. పవన్ కు పొలిటికల్ ఫ్యాన్స్ గా మారిపోయారు. అయితే 2024 ఎన్నికల తర్వాత పవన్ కల్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పుడు కూడా పెద్దగా ఆయన ఇమేజ్ ఇంచు కూడా చెక్కు చెదరలేదు. కానీ ఏడాది కాలం తర్వాత మాత్రం ఆయన ఇమేజ్కు బీటలు వారుతున్నట్లే కనిపిస్తుంది. ఎందుకంటే ప్రజాసమస్యలపై పట్టించుకోకపోవడం, రాష్ట్రంలో జరుగుతున్న హత్యలు, అత్యాచారాలపై స్పందించకపోవడంతో పాటు ప్రతిపక్ష నేతపై ఎప్పటిలాగానే విరుచుకుపడుతుండటం చాలా మందికి నచ్చడం లేదు. . పవన్ కల్యాణ్ వ్యవహారశైలి పొలిటికల్గా భిన్నంగా మారడం చూసి ఆయనకు ఓటేసిన వారే ఆశ్చర్యపోతున్నారు. ప్రశ్నిస్తానని వచ్చిన పవన్ కల్యాణ్ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడకా ప్రజలా సమస్యలపై ప్రశ్నించకుండా, ఇంకా ప్రతిపక్ష నేతను, అదీ పదకొండు సీట్లకే పరిమితమైన జగన్ను ప్రశ్నిస్తే ఏమొస్తుందన్న భావన అందరిలోనూ కలుగుతుంది. పవన్ కల్యాణ్ అధికారం రుచులు చూసిన తర్వాత తన వైఖరిని తానే మార్చుకున్నట్లుందన్న కామెంట్స్ సోషల్ మీడియా వేదికగా ఎక్కువగా కనిపిస్తున్నాయి. ప్రభుత్వంలో ఉంటూ ప్రశ్నించడం కష్టమేకావచ్చు. కానీ అన్ని విషయాల్లోనూ తలూపితే ప్రభుత్వం తీసుకునే కొన్ని ప్రజా వ్యతిరేక నిర్ణయాలకు కూడా పవన్ కల్యాణ్ రానున్నఎన్నికల్లో మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని ఆయన అభిమానులు ఆందోళన చెందుతున్నారు. ఏ విషయమైనా సూటిగా మాట్లాడి తనపై పడుతున్న అపవాదును తానే చెరిపేసుకోవాలని కోరుకుంటున్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం

# విజయోత్సవ సభ జరపడం హాస్యాస్పదం

- అయిపోయిన పెళ్లికి మేళం వాయించినట్లుంది
- అయినా ఏమి ఘన కార్యం సాధించారని?
- డాక్టర్ ఎన్ తులసి రెడ్డి




**వేంపల్లి - సూర్య వాస్తవం, జూన్ 23:**
ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా జూన్ 23న అమరావతిలో విజయోత్సవ సభ జరపాలని టిడిపి కూటమి ప్రభుత్వం నిర్ణయించడం హాస్యాస్ప దమని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. అయిపోయిన పెళ్లికి మేళంవా యించినట్లుంది అన్నారు. జూన్ 12వ తేదీకి ఏడాది అయి పోయింది. ఆరోజు విజయోత్సవ సభ జరపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అహ్మదాబాద్ విమాన ప్రమాదం వల్ల నిర్వహించ లేదు. అయినప్పటికీ కోట్ల రుపాయలు ఖర్చు పెట్టి ప్రచార ప్రసార సాధనాల్లో ప్రకటన లిచ్చింది ప్రభుత్వం. ఈ నేపథ్యంలో కోట్లు ఖర్చుపెట్టి 23 వ తేదీన మళ్ళీ విజయోత్సవ సభ జరపడం అవసరమా? అయినా ఏమి ఘన కార్యాలు చేశారని విజయోత్సవ సభ జరపాలనుకుంటున్నారని తులసి రెడ్డి సూటిగా ప్రశ్నించారు. కేవలం సంవత్సర కాలంలో ఒకటిన్నర లక్షల కోట్ల రూపాయల అప్పు చేసి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసినందుకా?విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో 15480 కోట్ల రూపాయల అదనపు భారం విద్యుత్ విని యోగ దారులమీద మోపి వీర బాదుడు బాధినందుకా? మండలానికి నాలుగు మద్యం షాపులు, నలభై బెల్టు షాపులు అన్నట్లు మద్యం పాలసీని చేసి ఇంటికొక త్రాగుబోతును తయారు చేస్తున్న ందుకా? రాష్ట్రాన్ని మద్యాంధ్ర ప్రదేశ్‌గా తయారు చేసినందుకా?రాష్ట్రాన్ని డ్రగ్గాంధ్ర ప్రదేశ్‌గా, గంజాయి ఆంధ్రప్రదేశ్‌గా మార్చి నందుకా? నిరుద్యోగ భృతి చెల్లించకుండా యువతను నమ్మించి మోసగించి నందుకా? అన్నదాత సుఖీ భవ హామీని అమలు చేయ కుండా అన్నదాతలను నమ్మించి మోసాగి ంచినందుకా? ఆడ బిడ్డ నిధిని అమలు చేయ కుండా ఆడ బిడ్డలను నమ్మించి మోసగిం చినందులకా? యస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీలకు, 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తామని చెప్పి అమలు చేయ నందుకా? ఉపా ధ్యాయుల, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించ నందుకా? రాష్ట్రానికి సంజీవినీ లాంటి ప్రత్యేక హెూదా సాధించ నందుకా? రాయల సీమకు, ఉత్తరాంధ్ర కు బుందేల్ ఖండ్ తరహా ప్రత్యేక ప్యాకేజీ సాధించ నందుకా?కడప జిల్లా లో స్టీల్ ప్లాంట్ నిర్మాణం,దుగరాజపట్నం ఓడ రేవు నిర్మాణం తదితర విభజన చట్టం లోని అంశాలను అమలు చేయనందుకా?తెలుగు దేశం పాలనలో రాష్ట్రం లో పాఠశాల విద్యలో తెలుగు మాధ్యమం లేకుండా చేసినందుకా?ఆంధ్రుల ఆత్మ గౌరవాన్ని నరేంద్ర మోడీ వద్ద తాకట్టుపెట్టినందుకా? మామిడి, మిర్చి, పొగాకు తదితర పంటలకు గిట్టుబాటు ధర లేక, కొనేవారు లేక రైతులు తీవ్ర ఇబ్బందుల్లో వున్నందుకా? టిడిపి కూటమి పాలనలో రాష్ట్రం పరిస్థితి పెనం మీద నుండి కన కన మండే నిప్పుల పొయ్యిలో పడ్డట్లు తయారైందని తులసిరెడ్డి అన్నారు. విజ యోత్సవ ర్యాలీలు చేసుకునే అర్హత టిడిపి కూటమి పార్టీలకు ఏమాత్రం లేదని తులసి రెడ్డి తేల్చి చెప్పారు.

**తీవ్ర ఇబ్బందుల్లో మామిడి రైతులు:** మామిడి రైతులు తీవ్ర ఇబ్బందుల్లో వున్నారు. పంట కొనేవారు లేరు,ప్రభుత్వమే రైతు భరోసా కేంద్రాల ద్వారా మామిడి పండ్లు కొనాలి. లేదా ఎకరాకు 50 వేల రూపాయల చొప్పున వష్ట పరిహారం ఇవ్వాలన్నారు.

**అంతర్జాతీయ వితంతువుల దినోత్సవం :**సమాజంలో మహిళలు ,ప్రత్యేకించి వితంతువులు తీవ్ర వివక్షకు గురవుతున్నారు.వారు గౌరవప్రదమైన జీవితం గడిపేటట్లు చర్యలు చేపట్టాలి .అందుకే 2010 నుంచి జూన్ 23 వ తేదీని అంతర్జాతీయ వితంతువుల దినోత్సవంగా ఐక్య రాజ్య సమితి ప్రకటించిందని తులసి రెడ్డి గుర్తు చేశారు.

**అంతర్జాతీయ ఒలింపిక్ దినోత్సవం:** ఆరోగ్య వంతమైన సమాజానికి క్రీడలు ఎంతో అవసరం.అందుకే జూన్ 23ను అంతర్జాతీయ ఒలింపిక్ దినోత్సవంగా ప్రకటించ డమయింది అని తులసి రెడ్డి అన్నారు.

## త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవంలో తులసి రెడ్డి



**వేంపల్లి - సూర్య వాస్తవం, జూన్ 23:** సోమవారం వేంపల్లిలో త్యాగరాజ స్వామి కమిటీ ఆధ్వర్యంలో త్యాగరాజ స్వామిఆరాధన ఉత్సవం ఘనంగా జరిగింది. రాజ్య సభ మాజీ సభ్యులు డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ త్యాగరాజ స్వామి కర్నాటక,శాస్త్రీయ సంగీతానికి మూల స్తంభం అన్నారు.త్యాగయ్య భూలోక నారద మహర్షి అని కీర్తించారు.శ్రీరామునికి నిజమైన భక్తుడు.96 కోట్ల సార్లు రామ నామం జపించాడు. నిధి చాల సుఖమా? రాముని సన్నిధి సేవ సుఖమా? అంటే రాముని సన్నిధి సేవసుఖం అన్నారు.భక్తిలో ప్రహ్లాదుడు, వైరాగ్యంలో శుకుడు, గానంలో నారదుడు, సాహిత్యం లో విద్యావతి వంటి వాడు త్యాగయ్య అని తులసి రెడ్డి శ్లాఘించారు.24 వేల కృతులు రచించారు. 205 రాగాలు సృష్టించారు. తెలుగు భాషకు వన్నె తెచ్చారు. సంగీత సాధన ద్వారా మోక్ష ప్రాప్తి పొందాడని ప్రతీతి. సంగీత, సాహిత్య రసజ్ఞుల హృదయాలలో త్యాగయ్య చిరంజీవిగా వున్నారని తులసిరెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో రత్నమయ్య, రామ కృష్ణ, రామాం జనేయులు, రవీంద్ర నాథ రెడ్డి,బండారు వెంకటేష్, అమర్‌నాథ్‌రెడ్డి, ఉత్తన్న,రాజు, మాబుతదితర త్యాగరాజ స్వామి భక్తులు పాల్గొన్నారు.

## దళారీ వ్యవస్థను నిర్మూలించాలి

### - సీబీఓ భాస్కర్ బాబు



**రాప్తాడు - సూర్య వాస్తవం, జూన్ 23:** రైతులు రైతు సంస్థలను బలోపేతం చేసుకుంటే దళారి వ్యవస్థను నిర్మూలించవచ్చని సిబిఓ కో-ఆర్డినేటర్ భాస్కర్ బాబు తెలియజేశారు. సోమవారం రాప్తాడు మండలంలోని బండమీదపల్లి గ్రామంలో రైతు ఉత్పత్తి దారుల పరస్పర సహాయక సహకార సంఘం లిమిటెడ్ 9వ వార్షిక మహాసభను నిర్వహించారు.ఈ సంధర్భంగా భాస్కర్ బాబు మాట్లాడుతూ రాప్తాడు మండల రైతు సంస్థలో మొత్తం 413 మంది వాటాదారులు ఉన్నారని తెలిపారు.2024-2025 వార్షిక సంవత్సరంలో రైతు సంస్థ లో జరిగిన వ్యాపార ఆర్థిక లావాదేవీలు ఆడిట్ నివేదికను పంటలు కొనుగోలు అమ్మకాలు వివరాలను వాటాదారులకు తెలియజేశారు. అలాగే నూతన పాలకవర్గంను ఎన్నుకున్నారు.ఎఎఫ్ ఏకాలజీ సంస్థ సహకారంతో ఈ రైతు సంస్థను ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. రైతులు పండించిన పంటలను రైతు సంస్థలకే అమ్మాలి.మనమందరం రైతు సంస్థలను బలోపేతం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు మండల టీం లీడర్ దస్తగిరి ఏఈ విష్ణువర్ధనరెడ్డి రైతు సంస్థ మేనేజర్ ప్రతాప్ కుమార్ రైతు సంస్థ సీఈవో మంజునాథ్ అధ్యక్షురాలు అనురాధ ఎస్ టి ఓ లు విక్రమ్ వేణు అరుణ వాటాదారులు ప్రజలు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఇంజనీరింగ్

# కార్మికులందరికీ వేతనాలు పెంచాలి

**- తల్లికి వందనంతో సహా, అన్ని రకాల సంక్షేమ పథకాలు అమలు చేయాలి : సిఐటియు**

**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూన్ 23:** మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు వేతనాలు పెంచి, సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఇతర అనేక సమస్యలు పరిష్కారం చేయాలని మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు డిమాండ్ చేశారు. సోమవారం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అనంతపురం నగలపాలక సంస్థలో పనిచేస్తున్న సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక అనంతపురం నగరపాలక సంస్థ నుంచి టవర్ క్లాక్ నుంచి, రఘువీరా మీదుగా, కలెక్టర్ కార్యాలయం వరకు స్కూటర్ ర్యాలీ కొనసాగింది. ఈ ర్యాలీలో సిఐటియు నగర అధ్యక్ష కార్యదర్శులు ఎస్. ముత్తుజా, వై. వెంకటనారాయణ మాట్లాడుతూ ఇంజనీరింగ్ కార్మికులకు పెరుగుతున్న ధరలకు అను గుణంగా, కనీస వేతనం పెంచాలని ఇప్పుడు వస్తున్న 15 వేల రూపాయలతో కుటుంబం గడవటం, కష్టంగా తయారైందని పర్మినెంట్ ఉద్యోగులకు ఇచ్చిన 1615 జీవ ప్రకారం, బేసిక్ వేతనంతో పాటు హెచ్ఆర్ఏ, డిఏ, ఐ.ఆర్, అమలు చేయాలని, లేదా జీవో 36 ప్రకారం 21,000, 24,500 అమలు చేయాలని డిమాండ్ చేశారు. తల్లికి




వందనం తో పాటు అన్ని రకాల సంక్షేమ పథకాలు కూడా ఇవ్వాలని, 60 ఏళ్లు దాటిన వారిని రిటైర్ చేసి ఇంటికి పంపుతూ ఎలాంటి రిటైర్మెంట్ బెన్ఫిట్ ఇవ్వ కుండా, ఖాళీ చేతులతో ఇంటికి పంపిస్తున్నారని, అలా కాకుండా రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించి,62 సంవత్స రాలకు సర్వీసింగ్ పెంచాలని, చనిపోయిన వారి ప్లేస్ లోనూ రిటైర్మెంట్ అయిన వారి ప్లేస్ లోనూ వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం కల్పించాలని కోరారు, ఆప్కాస్ రద్దు చేస్తే మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, అనంతపురం నగరపాలక సంస్థలో 2011లో 10 నెలల పిఎఫ్ పెండింగ్ లో ఉందని, తక్షణ వాటిని పరిష్కారం చేయాలని, లేకపోతే రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని, జూలై 2, తర్వాత నిరవధిక సమ్మె చేస్తామని. తెలిపారు. అనం తరం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్న గ్రీవెన్స్‌లో డిఆర్ఓ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మల్లికార్జున, సంజీవరాయుడు, నగర అధ్యక్ష కార్యదర్శులు మురళి ఓబుళపతి కోశాధికారి పోతులయ్య, తాడపత్రి నుంచి జుబేర్, గుత్తి రమణ, నాయకులు శివన్న సుబ్బిరెడ్డి, గౌరీ, లక్ష్మీ, జగదీష్, వన్నప్ప, సలీం, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు ప్రజా సమస్యల

# పరిష్కార వేదికకు 91 వినతులు

**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూన్ 23:**
అనంతపురం పోలీసు కార్యాలయంలో గుంతకల్లు డీఎస్పీ ఏ.శ్రీనివాస్, మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషాలు నిర్వహించిన “ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు కార్యక్రమానికి 91 పిటీషన్లు వచ్చాయి. జిల్లా నలమూలల నుంచి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించారు. పిటీషనర్లతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు.

కుటుంబ కలహాలు, రస్తా వివాదాలు, భర్త/అత్తారింటి వేధింపులు, భూ-ఆస్థి వివాదాలు, తదితర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకున్నారు. సదరు సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని, బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని డీఎస్పీలు ఆదేశించారు. సదరు పిటీషన్లపై తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపాలని సూచించారు. వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరించాలని సూచించారు.



## డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీకి నివాళి



**పత్తికొండ టౌన్ - సూర్య వాస్తవం, జూన్ 23:** భారత జనసంఘ్ వ్యవస్థాపకులు, జాతియోదుడు, రాజకీయ తాత్వికుడు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ 73వ వర్ధంతి సందర్భంగా పత్తికొండ మండలంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పత్తికొండ శారదా వృద్ధాశ్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, శ్రద్ధాంజలి ఘటిస్తూ మౌనప్రార్ధనతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి పత్తికొండ మండల బీజేపీ అధ్యక్షుడు కరణం నరేష్ అధ్యక్షత వహించగా, అసెంబ్లీ కో-కన్వీనర్ గోవర్ధన్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....డాక్టర్ ముఖర్జీ సమైక్యతకు నిలువెత్తు ప్రతిరూపం, ఆర్టికల్ 370 రద్దు ఆయన స్వప్నం, ఆయన జీవితం, త్యాగం భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. “నిజమైన దేశభక్తుడికి సోమవారం ఘనంగా నివాళి అర్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది” అని పేర్కొన్నారు. ఆయన సైద్ధాంతిక విశ్వాసాలు, విలువల పట్ల ఉన్న నిబద్ధత ప్రతి నాయకుడికి ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మాలేకరు వీరేశ్, బీజేపీ రాష్ట్ర కౌన్సిలింగ్ సభ్యుడు దండి మల్లికార్జున, కళాకారుల సంఘం జిల్లా కన్వీనర్ రామ్మోహన్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గోరంట్ల, సీనియర్ నాయకులు కన్నం చంద్రన్న, కార్యకర్తలు, వృద్ధాశ్రమ నిర్వాహకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కోర్టు ఉత్తర్వులను గౌరవించవలసిన బాధ్యత ప్రతి నాయకుడికి ప్రతి అధికారికి ఉంది

## - సింధనూర్ నాగరాజు పిలుపునిచ్చారు



**రాయదుర్గం- సూర్యవాస్తవం, జూన్ 23** :చిందనూరు నాగరాజు బహుజన్ సమాజ్ కోర్టు ఉత్తర్వలను గౌరవించవలసిన బాధ్యత ప్రతి నాయకుడికి ప్రతి అధికారికి ఉంది అందరికీ తెలిసినదే గతంలో ఉన్న అర్చకులు నరసింహమూర్తి ఆ అర్చకులు హైకోర్టు ఉత్తర్వులతో ఈవోని కలవడం జరిగింది. ఈవో ఎట్టకేలకు స్పందించి వారికి ఆలయ బీగాలు, బాధ్యతలు అప్పజెప్పడం జరిగింది. ఆయన వెంటనే అక్కడి నుండి. తప్పుకుని కొంతమంది అధికార పార్టీ నాయకులను మద్దతుగా వ్యవహరించడం జరిగింది . అక్కడికి కొంతమంది అధికార పార్టీ నాయకులు వచ్చి కోర్టు ఉత్తర్వులు తెచ్చిన అర్చకులతో వాదోపవాదం చేయడం జరిగింది. ఆ అర్చకులను బెదిరించి వారితో కాళీ పేపర్ పైన కూడా సంతకాలు పెట్టించుకోవడం జరిగింది. వారాంతకు వారే మాకు ఈ అర్చక పదవి వద్దు అని విధంగా సంతకాలు చేపించుకోవడం జరిగింది. ఆ అర్చకులను భయభ్రాంతులకు గురిచేసి ఈ విధంగా సంతకాలు సేకరించి. అలా చేయకపోతే మీ ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లుతుందని బెదిరించడం జరిగింది . భయభ్రాంతులకు గురైన అర్చకులు సంతకాలు చేయడం జరిగింది. రాయదుర్గంలో ఎటువంటి పాలన జరుగుతూ ఉందో ఒక్కసారి ప్రజలు గమనించాలని నేను ప్రజలకు మనవి చేస్తున్నాను అయ్యా అధికారం ఈరోజు ఉండొచ్చు రేపు ఉండకపోవచ్చు కానీ ఇలాంటి చర్యలకు పాల్పడితే అధికారులు సహిస్తారేమోగానీ ఆ భగవంతుడు మిమ్మల్ని సహించడు. అధికారం ఉందో లేదో అని ఇలాంటి చర్యలకు పాల్పడితే బహుజన్ సమాజ్ పార్టీ చూస్తూ ఊరుకోదు. కొంతమంది అధికార పార్టీ నాయకులు శ్రీ వైష్ణవులే పూజలు చేయాలి కొత్తవాదం తెర మీదకి తెచ్చారు బాగానే ఉంది దేశంలో రాష్ట్రంలో ఉన్న వెంకటేశ్వర స్వామి గుడిలో ఎంతమంది శ్రీ వైష్ణవులే అర్చకులుగా ఉన్నారు మీకు తెలుసా తెలియకపోతే తెలుసుకోండి టీటీడీలో కూడా శ్రీవైష్ణవులే కాకుండా ఇతర బ్రాహ్మణులు కూడా ఆ శ్రీవారికి పూజలు జరుపుతున్నారు దాన్ని కూడా మీరు గమనించండి. గత 14 సంవత్సరాల నుంచి జరగని అపచారం ఇప్పుడు కోర్టు ఉత్తర్వులు తెచ్చుకున్న ఈ అర్చకులు పూజలు చేస్తే జరుగుతుందా. గత 14 సంవత్సరాల నుండి వారే కదా అర్చకులు గతంలో. దీన్ని ప్రజలు గ్రహిస్తున్నారు నాయకులూ కూడా గమనించాలని మనవి ఏదైతే ఏమి? కోర్టు ఉత్తర్వలను గౌరవించవలసిన బాధ్యత ప్రతి నాయకుడికి ప్రతి అధికారికి ఉంది దీన్ని ముఖ్యంగా గమనించాలి అధికారం మా చేతిలో ఉందని ఇష్టానుసారంగా ప్రవర్తిస్తే ప్రజలు గాని మేము గాని చూస్తూ ఊరుకోము మీకు సరైన గుణపాఠం చెప్పాల్సి వస్తుందని. హెచ్చరిస్తూ బహుజన్. చివరిగా ఎమ్మెల్యే గారికి మా విన్నపం అయ్యా ఈ విషయాన్ని మీరు గమనించి కోర్టును గౌరవించి సరైన నిర్ణయం తీసుకోవాల్సిందిగా మా మనవి సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాయలసీమ ఇంచార్జ్ చిందనూరు నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

# యువత పోరుకు బయలుదేరిన వైసిపి నేతలు



**నాయుడుపేట , సూర్య వాస్తవం జూన్ 24:** నెల్లూరు కలెక్టరేట్ వద్ద సోమవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన యువత పోరు కార్యక్రమంలో పాల్గొనేందుకు నాయుడుపేట పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య క్యాంపు కార్యాలయం వద్ద నుండి సూళ్లూరుపేట నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు పాలేటి నాగార్జున ఆధ్వర్యంలో పలువురు వైసిపి నాయకులు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి,నాయుడుపేట మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఒట్టూరు కిషోర్ యాదవ్,సూళ్లూరుపేట నియోజకవర్గం వైసీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు ఈదా రత్నశ్రీ ఓజిలి మండల వైసిపి అధ్యక్షులు పాదర్తి హరినాథ్ రెడ్డి,తడ మండల కన్వీనర్ ఆర్ముగం,దొరవారి సత్రం మండల వైసిపి అధ్యక్షులు రాహుల్ రెడ్డి,వైసిపి నాయకులు నాగిరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి,పిండుకూరు మధుసూదన్ రెడ్డి,నెలవల రవి, నిడిగింటి చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# యువత పోరు నిరసనలో వైసిపి నేతలు

**నాయుడుపేట , సూర్య వాస్తవం జూన్ 24:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నెల్లూరు నగరంలో జరిగిన యువత పోరు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వి ఆర్ సి సెంటర్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు యువత పోరు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో గూడూరు నియోజకవర్గ వైసీపీ కల్చరల్ వింగ్ విభాగం అధ్యక్షులు వాకాటి అశ్విన్ రెడ్డి, గూడూరు నియోజకవర్గ వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు మాచిరెడ్డి సుధీర్ కుమార్ రెడ్డి, సూళ్లూరుపేట నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు పాలేటి నాగార్జున, పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# క్రమశిక్షణతో చదువుకుంటే ఉజ్వల భవిష్యత్తు

## - ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి



**సిద్దవటం - సూర్యవాస్తవం, జూన్ 23 :** విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదువుకుంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎంఎల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. సిద్దవటం మండలంలోని ఉప్పరపల్లి శివారులోని హ్యాపీ కిడ్స్ హై స్కూల్ కరెస్పాండెంట్ అనిల్ కుమార్ రెడ్డి ఆహ్వానం మేరకు అడ్మినిస్ట్రేషన్ భవనాన్ని సోమవారం ఎంఎల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మీలో ఎంత మందికి తల్లికి వందనం డబ్బులు పడ్డాయని ఎంఎల్సీ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో, కళాశాలల్లో చదువుకుంటున్న విద్యార్థుల తల్లి దండ్రులు ప్రభుత్వ సహకారన్ని సద్వినియోగించు కోవాలన్నారు. 1వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఒక ఇంట్లో ఎంత మంది విద్యార్థులు ఉంటే అంతమందికి రాష్ట్ర ప్రభుత్వం తల్లికి వందనం ద్వారా రూ. 13000 ఆర్థిక సహాయాన్ని వారి తల్లుల ఖాతాలోకి డబ్బులు జమ చేయడం జరిగిందన్నారు. అలాగే డిగ్రీ, పీజీ స్థాయి విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్ ద్వారా ప్రభుత్వం వారి తల్లి ఖాతాలోకి డబ్బులు జమ చేసి ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరుగుతుందన్నారు. కష్టపడి చదువు కునే విద్యార్థులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ వెన్నుదున్నుగా ఉంటుందన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో చదువులో బాలికలే రాణిస్తున్నారనడానికి వారు సాధిస్తున్న అత్యధిక మార్కులే





కారణమన్నారు. అలాగే ఉద్యోగాల్లో సైతం అత్యధికంగా మహిళలే ఉద్యోగాలు సాధిస్తున్నారన్నారు. దేశంలోనే అత్యంత కఠినమైన యూపీఎస్సీ పరీక్షలలో సైతం పట్టుదలతో చదివి ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్‌లను బాలికలు సాధిస్తున్నారన్నారు. ఇటీవల జరిగిన భారత్ - పాకిస్తాన్ మధ్య జరిగిన యుద్ధంలో కూడా భారత్ కు చెందిన ఖురేషి అనే మహిళా పైలెట్ కేవలం 25 నిమిషాల్లో పాకిస్తాన్ పై బాంబుల వర్షం కురిపించి మళ్ళీ భారత్‌కు చేరుకుందన్నారు. బాలికలను స్ఫూర్తిగా తీసుకుని బాలురు కూడా ఐఐటీ, ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, టెక్నాలజీ విభాగాల్లో రాణించి తల్లిదండ్రులకు చదువుకుంటున్న విద్యాసంస్థకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని సూచించారు. తదనంతరం ఎంఎల్సీ తో కరచాలనం చేసేందుకు విద్యార్థులు పోటీపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పద్మజ, పాఠశాల కరెస్పాండెంట్ కుడుముల అనిల్ కుమార్ రెడ్డి, డైరెక్టర్ శివకుమారి, ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సేవే మా ధ్యేయం

- ప్రతి మనిషికీ బాసట అన్న సంకల్పంతో ముందుకు సాగుతున్న మంత్రి సత్యకుమార్ యాదవ్
- విదేశంలో చిక్కుకున్న యువకుడిని సురక్షితంగా స్వదేశానికి రప్పించిన మంత్రి సత్యకుమార్ యాదవ్
- ధర్మవరంలో మంత్రి కార్యాలయానికి వచ్చి కృతజ్ఞతలు తెలిపిన ఫారూక్

**ధర్మవరం - సూర్య వాస్తవం, జూన్ 23 :** ఉపాధి కోసం సౌదీ అరేబియాకు వెళ్లి తీవ్ర మానవతా సంక్షోభంలో చిక్కుకున్న ధర్మవరం యువకుడు సయ్యద్ ఫారూక్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సహకారంతో సురక్షితంగా స్వదేశానికి తిరిగి వచ్చారు. ఈ ఉదంతం మంత్రి మానవతా దృక్పథాన్ని, బాధితుల పట్ల ఆయన స్పందనను ప్రతిబింబిస్తోంది. పుట్టపర్తికి చెందిన ఓ ప్రైవేట్ ఏజెంట్ ద్వారా డ్రైవర్ ఉద్యోగం కోసం నమ్మి సౌదీలోకి వెళ్లిన ఫారూక్, అక్కడ బలవంతపు గృహ పనులు చేయించడమేగాక, ఆహార, నివాసం లేకుండా, జీతాలు ఇవ్వకుండా నరకయాతన అనుభవించారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆయన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హరీష్ బాబుతో వీడియో కాల్ చేసి తన బాధను వివరించారు. వెంటనే స్పందించిన హరీష్ బాబు, ఈ విషయం రాష్ట్ర మంత్రి సత్యకుమార్ దృష్టికి తీసుకెళ్లారు. మానవతా దృక్ప థంతో స్పందించిన మంత్రి, ఈ విషయాన్ని



తక్షణమే కేంద్ర విదేశాంగ సహాయ మంత్రి కీర్తివర్ధన్ సింగ్ కి అధికారిక లేఖ ద్వారా తెలియజేశారు.

**ఆ లేఖలో మూడు ప్రధాన అంశాలను ప్రస్తావించారు:**

1. ఫారూక్ ప్రాణభద్రతను కల్పించాలి,
2. అతని పాస్‌పోర్టును తిరిగి అందజేయాలి,
3. భారత రాయబార కార్యాలయం ద్వారా స్వదేశ రాకను వేగవంతం చేయాలి. ఈ చర్యల ఫలితంగా

ఫారూక్ జూన్ 22న భారత్‌కు తిరిగి రాగా, జూన్ 23న సోమవారం ధర్మవరంలోని మంత్రి కార్యాలయా నికి వచ్చి కార్యాలయ సిబ్బందిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్‌తో టెలిఫోన్ ద్వారా ప్రత్యక్షంగా మాట్లాడిన ఫారూక్, మంత్రిగారి సహకారం లేకపోతే నేను ఇక్కడ జీవించి ఉండేవాడినే కాదు. నా జీవితాన్ని రక్షించిన ఆయన దేవుడిలాంటి వారు అని ఎమో షనల్‌గా తెలిపారు.

ఈ ఉదంతం బీజేపీ నాయకులు ఎంతగా సామాన్యుల పట్ల కట్టుబాటుతో ఉన్నారో చాటి చెబుతుంది. విదేశాల్లో చిక్కుకుపోయిన ఓ యువకుడి క్షేమాన్ని సత్వర స్పందనతో సాధించడంలో, మంత్రి తక్షణ చర్యలు, హరీష్ బాబు చొరవ, ప్రభుత్వ స్థాయిలో జరిగిన సమన్వయం అన్నీ ప్రశంసనీయం. భారతీ యుల భద్రత కోసం బీజేపీ ప్రభుత్వం ఎప్పుడూ నిల బడి ఉంటుందన్నదానికి ఇది ఒక ప్రత్యక్ష సాక్ష్యం.

# మున్సిపాలిటీ, ఆర్ అండ్ బి స్థలాలు ఆక్రమణలు

## - పట్టించుకోని అధికారులు

**నాయుడుపేట , సూర్య వాస్తవం జూన్ 24:** నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలో మున్సిపాలిటీ ఆర్ అండబి స్థలాల తోపాటు డ్రైనేజీ కాలవలు సైతం ఆక్రమణలకు గురవుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. దీనితో భవన నిర్మాణదారులు యదేచ్ఛగా ఆర్అండ్‌బి మున్సిపాలిటీ స్థలాలను ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారు. నాయు డుపేట మండలంలోని మేనకూరులో సెజ్‌లో అంతర్జాతీయ పరిశ్రమలు ఏర్పడడంతో నాయు డుపేటకు ప్రపంచ స్థాయి గుర్తింపు వచ్చింది. మేనకూరు సెజ్ లోని పరిశ్రమల్లో వేలాది మంది కార్మికులు ఉద్యోగులు పనిచేస్తుండడంతో నాయు డుపేట పట్టణంతో పాటు చుట్టుపక్క ప్రాంతాల్లోని స్థలాల ధరలకు భారీగా రెక్కలు వచ్చాయి. దీనితో ఖాళీగా ఉన్న ఆర్ అండ్ బి, మున్సిపాలిటీ స్థలాలను సైతం భవన నిర్మాణ యజమానులు ఆక్రమిస్తున్నా పట్టించుకునే వారు కరువయ్యారు. నాయుడుపేట పట్టణంలో కొందరు భవన నిర్మాణదారులు తాము నిర్మించబోయే భవన నిర్మాణాలకు మున్సిపాలిటీలో రెసిడెన్షియల్ ప్లాన్ అప్రూవల్ తీసుకొని కమర్షియల్ భవన నిర్మాణాలు చేపడుతున్నారు.దీనికి తోడు భవన నిర్మాణాల ముందు ఉన్న సుమారు 15 అడుగుల ఆర్ అండ్ బి,మున్సిపాలిటీ స్థలాలను ఆక్రమించి పార్కింగ్ టైల్స్ ఏర్పాటు చేసుకుంటున్నారు.అలాగే డ్రైనేజీ కాలవలపై స్లాబు,బండలు వేసి మూసి వేస్తున్నారు.దీనితో పారిశుద్ధ్య కార్మికులు డ్రైనేజీ కాలవలను శుభ్రం చేసే వీలు లేకపోవడంతో మురుగునీరు రోడ్లపై ప్రవహించడం తోపాటు విపరీతంగా దోమల వృద్ధి చెంది పట్టణ ప్రజలను పీడిస్తున్నాయి.దేశ విదేశాల నుండి వివిధ రకాల వస్తువులు,పరికరాలను తీసుకునే



వెళ్లే భారీ వాహనాలు నాయుడుపేట పట్టణంలోని శ్రీకాళహస్తి బైపాస్‌రోడ్డు నుండిఎల్ ఏ సాగరం, లోతువాని గుంట,పిచ్చిరెడ్డి తోపు మీదుగా పార్క్ సెంటర్ నుండి మేనకూరు సెజ్ కు చేరుకుంటున్నాయి.ఎంతో ప్రాధాన్యత ఉన్న ఈ రహదారి ఆక్రమణలతో కుంచించుకు పోతుంది.పిచ్చిరెడ్డి తోపు ప్రాంతంలో నూతనంగా భవన నిర్మాణాలు చేపడుతున్న వారు ఆర్ అండ్ బి,మున్సిపల్ స్థలాల ఆక్రమించి పార్కింగ్ టైల్స్ వేస్తున్న పట్టించుకునేవారు కరువయ్యారు. తమ భవన నిర్మాణాల ముందు పార్కింగ్ ప్రదేశాలుగా ఆర్ అండ్ బి,మున్సిపల్ స్థలాలను ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నా సంబంధిత అధికారులకు చీమకుట్టినట్టైనా లేదన్న వాదనలు వినిపిస్తున్నాయి.ఇకనైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని మున్సిపాలిటీ,ఆర్ అండ్ బి స్థలాల ఆక్రమణలను తొలగించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# అసాంఘిక శక్తులను ఉపేక్షించం

## -శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి.రత్న



**శ్రీ సత్యసాయి జిల్లా- సూర్య వాస్తవం, జూన్ 23:** జిల్లాలో పోలీసు యంత్రాంగం శాంతి భద్రతల ధ్యేయంగా పనిచేస్తుందని, అసాంఘిక శక్తులను ఎవరిని ఉపేక్షించమని శ్రీసత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న సోమవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. జిల్లాలో ఇటీవల కాలంలో పటిష్టమైన ఎన్ఫోర్స్మెంట్ వర్క్ తో నేరాల తగ్గుముఖం పట్టే విధంగా పోలీసు వ్యవస్థ పని చేస్తోందన్నారు. ఆర్థిక నేరాలకు, గొడవలకు, దౌర్జన్యాలకు, మోసాలకు పాల్పడుతున్న వ్యక్తులపై బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదుల మేరకు, చట్ట పరిధిలో విచారించి కేసు నమోదు చేస్తున్నామన్నారు. ఇటీవలే కొత్త చెరువులో జరిగిన ఒక స్థల గొడవ వివాదంలో, మొరిమి శెట్టి పాండు కీలక సూత్రధారి కావడంతోపాటు, వ్యాపారాలు కంపెనీల పేరుతో, ఆర్థిక నేరాలకు, మోసాలకు పాల్పడి ఎంతోమందిని మోసగించారని బాధితుల నుంచి ఫిర్యాదులు అందాయన్నారు. ఈ ముద్దాయి పై దేశంలోని వివిధ రాష్ట్రాలలో ఆర్థిక నేరాలకు, మోసాలకు పాల్పడిన ఘటనలలో ఇప్పటికే 48 కేసులు పైగా నమోదు అవ్వడం జరిగిందన్నారు. అతని గత చరిత్ర, నేరాల ఆధారంగా ఈ ముద్దాయిని అరెస్టు చేసి విచారించడం జరిగిందని ఇందులో అతడు చేసిన మోసాలను అంగీకరించారన్నారు. అంతేతప్ప ఎక్కడా పోలీసులు ఎటువంటి ఇబ్బందులకు గురి చేయలేదన్నారు. ఆదివారం ముద్దాయిని అరెస్టు చేసి వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం న్యాయస్థానం ముందు హాజరపరిచి రిమాండ్ కు పంపడం జరిగిందన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా పోలీసులపై నిరాధారమైన ఆరోపణలు చేయడాన్ని ఖండిస్తున్నామని ఎస్పీ ఓ ప్రకటనలో తెలియజేశారు.

## అందరికీ తల్లికి వందనం డబ్బులు పడ్డాయా

**- ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి**



**సిద్దవటం - సూర్యవాస్తవం, జూన్ 23:** మీ అందరికీ తల్లికి వందనం డబ్బులు పడ్డాయా అని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మండలంలోని మాధవరం -1 గ్రామ పంచాయతీ పార్వతీపురం ఎస్పీబీవీడీ సభా హైస్కూల్‌ను సోమవారం ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల గదులను సందర్శించారు. ప్రభుత్వ పాఠశాలలో అమలవుతున్న కొత్త విద్యా విధానాలను, పథకాలను ఉపయోగించుకొని విద్యార్థులు చక్కగా విద్యను అభ్యశించి అందరూ ప్రయోజకులు కావాలని సూచించారు. విద్యార్థుల ఉత్సాహాన్ని, సామర్థ్యాన్ని, క్రమశిక్షణ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండంట్ ఎం.డీ. మధుసూదన్, అధ్యక్షులు ఎం.డి ప్రసాద్ సీనియర్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## టీడీపీ వార్డు కమిటీల ఎంపిక



**కదిరి - సూర్యవాస్తవం, జూన్ 23:** పట్టణంలోని 14, 17, 18, 34 వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిలను, వార్డు సభ్యులను సోమవారం తెలుగుదేశం పార్టీ కదిరి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్ ఇకగ్రీవంగా ఎంపిక చేశారు. కదిరి నియోజకవర్గం శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు ఎంపిక చేయబడినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న సంస్థగత ఎన్నికలలో భాగంగా వార్డు మెంబర్ల ఎంపిక ప్రక్రియలో తెలుగుదేశం పార్టీ బలోపేతం చేయడానికి ముందస్తు సన్నాహాలు చేస్తున్నట్టు ప్రకటించారు. వార్డు ఇన్చార్జిలుగా మహబూబ్ బాషా, ఇన్యత సావిత్రమ్మ, ఫారుక్, శ్రీరాములు, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు హరినాథ్ లను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఇమామ్ అక్రమ్ మౌలానా, జెకె జాఫర్ అలీ, నరసింహులు, గంగన్న, మహబూబ్ పీరా, ఇలియాస్, నూర్, గంగిశెట్టి, హేమద్ర, శ్రీనివాసులు, రవి, వేమ నారాయణ, ఆజం తదితరులును ఎంపిక చేసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని తెలియజేశారు.


## లక్ష్మి చెన్నకేశవ స్వామి వార్షికోత్సవ వేడుకలు



**సిద్ధవటం - సూర్యవాస్తవం, జూన్ 23:** మండలంలోని వంతాటిపల్లి గ్రామం లంకమల అభయారణ్యంలో వెలిసిన శ్రీ నిత్య పూజేశ్వర కోనలోని పంచలింగాల గుడి వద్ద వెలసిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామికి సోమవారం మాచుపల్లి గ్రామ ప్రజలు 28 వ వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు, రంగసముద్రం మల్లికార్జున శర్మ మాట్లాడుతూ స్వామివారికి అభిషేకం, అలంకరణ, గణపతి పూజ, పుణ్యాహవాచనం, పంచామృతాభిషేకం వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించి వచ్చిన భక్తులకు అన్నప్రసాదాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాచుపల్లి గ్రామానికి చెందిన, బి గంగా వీరుడు, మరికొందరు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సమస్యలపై సీఐ, మున్సిపల్ కమిషనర్‌కు వినతి

**- బీజేపీ నాయకులు**



**గుత్తి - సూర్యవాస్తవం, జూన్ 23:** గుత్తి మండల శాఖ ఆధ్వర్యంలో గుత్తి ఆర్ఎస్ ట్రాఫిక్ రోడ్ల పరిస్థితి తోపుడు బండ్లు ఆటోలవల్ల ట్రాఫిక్ సమస్య నుంచి పాదచారులు, వాహన చోదకుల రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాల్సిందిగా గుత్తి పట్టణ సిఐ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియాలకి వినతి పత్రం అందచేశారు. భారతీయ జనతాపార్టీ ఈ కార్యక్రమానికి గుత్తి మండలాధ్యక్షులు పాలమూరు చంద్రశేఖర్, పట్టణాధ్యక్షులు బిసి వెంకప్ప, పట్టణ మండల ప్రధాన కార్యదర్శులు నూరు హసన్ బాషా, ఆముదాల వెంకటరాముడు, జిల్లా కార్యదర్శి ఆకుల శ్రీనివాస్, సీనియర్ నాయకులు మాజీ చేనేత జిల్లా అధ్యక్షులు కే.మనోహర్, మహిళా మోర్చా గుత్తి పట్టణ అధ్యక్షురాలు హేమలత, సీనియర్ నాయకులు చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలి

**- డి.ఆర్.ఓ మధుసూదన్ రావు**



**రాయచోటి - సూర్య వాస్తవం, జూన్ 23:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలని డిఆర్ఓ మధుసూదనరావు అధికారులను ఆదేశించారు. రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం జిల్లా డిఆర్ఓ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం- పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారం పై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు. ప్రతి సమస్యను మరియు ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్‌ను ప్రభుత్వం సీరియస్‌గా పరిశీలిస్తుందని, కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించాలన్నారు. ఇప్పటికే పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలన్నారు. సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు. సమస్య ఏమిటి, దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలని, చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని డిఆర్ఓ అన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.

**అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించిన డిఆర్ఓ :** ఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం రాయచోటికి వచ్చిన అర్జీదారులకు డిఆర్ఓ స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించారు. అర్జీ దారులు ఈ సౌకర్యాలను వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేశారు.

**ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు :** రాయచోటి మండలం గొర్లమదేడు కు చెందిన ఫయాజ్ భాష తాను వికలాంగుడినని తనకు మూడు చక్రాల వాహనాన్ని ఇప్పించవలసిందిగా డిఆర్ఓకు విన్నవించుకున్నారు. రాజంపేట మండలం వద్దుపల్లి గ్రామానికి చెందిన శేషమ్మ తన భర్త 2023 లో చనిపోయాడని తనకు వితంతు తన పింఛనును ఇప్పించ వలసిందిగా డిఆర్ఓకు విన్నవించుకున్నారు. నందలూరు మండలం పొత్తపి గ్రామానికి చెందిన సాంబశివ నాయుడు తనకు వృద్ధాప్య పింఛను ఇప్పించవలసిందిగా జిల్లా డిఆర్ఓకు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏడి సర్వే భరత్ కుమార్, జిఎస్డబ్ల్యూఎస్ శాఖ జిల్లా అధికారి లక్ష్మీపతి, ఎస్డిసి రాఘవేంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# యువత పోరుకు తరలి వెళ్ళిన వైసీపీ నాయకులు



**చెన్నూరు - సూర్యవాస్తవం, జూన్ 23:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన యువత పోరు కార్యక్రమానికి చెన్నూరు కు చెందిన వైయస్ఆర్సీపీ యువ నాయకులు మండల యూత్ వింగ్ అధ్యక్షులు పి నిత్య పూజయ్య ఆధ్వర్యంలో యువత భారీ సంఖ్యలో మోటార్ బైక్ లలో సోమవారం ఉదయం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి యూత్ వింగ్ పి. నిత్య పూజ మాట్లాడుతూ, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, ఆయన తనయుడు కమలాపురం నియోజకవర్గం ఇంచార్జ్ పోచం రెడ్డి రామాంజుయు రెడ్డి ఆదేశాల మేరకు చెన్నూరు నుండి భారీగా బైకులలో యువత పోరుబాటకు తరలి వెళ్లడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్యార్థులకు ఫీజ్ రియంబర్స్మెంట్ ఇవ్వకపోవడంతో అటు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు మనోవేదనకు గురవుతున్నారని తెలిపారు. గత వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో విద్య ,వైద్యం, వ్యవసాయ రంగాలకు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పెద్దపీట వేయడం జరిగిందన్నారు. నేడు కూటమి ప్రభుత్వం వాటన్నిటిని తుంగలో తొక్కి విద్య వైద్య వ్యవసాయ రంగాలను, భ్రష్టు పట్టించడం జరిగిందన్నారు. కేవలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై అక్రమ కేసులు మోపడం, వారిని జైల్లో పెట్టడమే ముఖ్య ఉద్దేశంగా పాలన సాగుతుందని ఆయన కూటమి ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. ఇలాగే కొనసాగితే రాబోవు రోజుల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మరింత ఉధృతంగా కూటమి ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తామని ఆయన తెలిపారు. అధికారంలోకి రాకముందు అయితే ప్రజలకు హామీ ఇచ్చారో వాటన్నిటిని నెరవేర్చి దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగాలని అలాకాకుండా కక్ష సాధింపు ధోరణితో దాడులు నిర్వహిస్తే సహించబోమని రాబోవు రోజులలో కూటమి ప్రభుత్వానికి తగిన విధంగా బుద్ధి చెబుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు టీఎన్ చంద్రారెడ్డి, మండల యూత్ వింగ్ ఉపాధ్యక్షులు రామకోటి రెడ్డి, మండల ప్రచార కమిటీ అధ్యక్షులు దేవగుడి భాస్కర్ రెడ్డి, వైయస్సార్సీపి మండల యూత్ వింగ్ కార్యదర్శి సాయినాథ రెడ్డి, వెంకటకృష్ణ సాయి పవన్ కుమార్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పార్థసారథి, బ్రహ్మయ్య, శివరాం, ఖాజా, తదితరులు పాల్గొన్నారు

# అంతర్ జిల్లా ట్రాన్స్‌ఫార్మర్ల దొంగలు అరెస్ట్

**- 11పోలీస్ స్టేషన్ల పరిధిలోని 28 కేసుల్లో 40ట్రాన్స్ ఫారాలు ధ్వంసం**

**- రూ. 11,42,600 విలువైన కాపర్ వైర్ సీజ్**

**- దొంగలను పట్టుకోవడంలో ప్రతిభ కనబరచిన సీఐలు జీవన్ గంగనాథ్ బాబు, చంద్రశేఖర్**



**మదనపల్లె - సూర్యవాస్తవం, జూన్ 23:** ట్రాన్స్‌ఫార్మర్‌ల చోరీ కేసులో అంతర్ జిల్లా దొంగలు ఇద్దరిని అరెస్టు చేసినట్లు మదనపల్లె డి.ఎస్.పి మహేంద్ర, సిఐలు చంద్రశేఖర్, జీవన్ గంగానాద్ బాబు తెలిపారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ ఆదేశాలతో బి కొత్తకోట, బీరంగి రైతుల వ్యవసాయ పొలాల వద్ద విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్స్ ధ్వంసం చేసి రాగి వైరు చోరీ చేస్తున్న నిందితులపై నిఘా పెట్టడం జరిగిందన్నారు. ఈ క్రమంలో బీరంగి కంబల్ల పల్లె వద్ద 23న వాహనాలు తనిఖీలో సత్య సాయి జిల్లా, ఓబుల దేవుని చెరువు మండలం, బుడిసిపల్లికి చెందిన కోటిరెడ్డి రామకృష్ణారెడ్డి48, అదే మండలం పగడాలవారిపల్లి కు చెందిన వెంకటేష్‌లు పట్టుబడినట్లు తెలిపారు. నిందితుల వద్ద రాగివైర్ స్వాదీనం చేసుకొని బి. కొత్తకోట పోలీస్ స్టేషన్‌కు తరలించి అన్నమయ్య జిల్లా క్రైమ్ సీఐ చంద్రశేఖర్ సిబ్బందితో విచారించడంతో అన్నమయ్య జిల్లాలోని బి కొత్తకోట, పిటిఎం, మదనపల్లి, కురబలకోట, గాలివీడు, పీలేరు, నల్లచెరువు, తనకల్లు, ములకలచెరువు మండలాల్లో దాదాపు 40 ట్రాన్స్ఫార్మర్లను ధ్వంసం చేసి రాగి వేరు చోరీ చేసినట్లు నిందితులు నేరం అంగీకరించినట్లు చెప్పారు. అలాగే వీరిద్దరిపై 11 పోలీస్ స్టేషన్లలో 28 కేసులు ఉన్న పేర్కొన్నారు. దర్యాప్తులో నిందితుల రూ. 11.42,600 లక్షల విలువైన 626 కేజీల కాపర్ వైరును సీజ్ చేసి, టెక్నికల్ ఆధారాలతో నిందితులను అరెస్టు చేశామని డిఎస్పీ తెలిపారు. ఈ కేసులో దొంగలను పట్టుకోవడానికి రాఘవ, శంకర, దొరబాబు, చలపతి, శివ సుబ్బయ్య, నరసింహులకు క్యాస్ అవార్డులకు జిల్లా ఎస్పీ రెకమండ్ చేయడం జరిగిందని డిఎస్పీ తెలిపారు.

# నూతన తహాశీల్దార్‌ని కలిసిన సిపిఐ నాయకులు



**గుత్తి - సూర్యవాస్తవం, జూన్ 23:** గుత్తి పట్టణం నూతన తహశీల్దా ర్ పుణ్యవతి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సిపిఐ పార్టీ నాయకులు మర్యదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా గుత్తి పట్టణం, మండలంలో ఉన్న సమ స్యలతో కూడిన వినతి పత్రము సమర్పించడం జరిగింది. జూన్ రెండో తారీకు ప్రజా సమస్యల ప రిష్కార వేదిక కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగింది. రెవెన్యూకి సంబంధించిన అర్జీ రూపాల్లో వచ్చినటువంటి ఆ సమస్యలను పరిష్కరించాలని, పట్టాదారి పాస్ పుస్తకాలు, రైతులికి ఇబ్బంది లేకుండా ఇవ్వాలని, మిగులు భూములకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వ స్థలాలలో హెచ్చరిక బోర్డుల్ని ఏర్పాటు చేయాలి. ఎందుకంటే ఇప్పుడు ఆ భూములలో ఈ బోర్డులు లేవు కనుక ఈ మధ్యకాలంలో కొన్ని ప్రభుత్వ భూములు అక్రమణాకి గురైనయి కాబట్టి, వాటిపైన చర్యలు తీసుకోవాలి. గత ప్రభుత్వం లచ్చన్నపల్లి రోడ్డు పక్కన గల భూములు, ప్రభుత్వ హైస్కూల్ పక్కన గల భూములు మొత్తం అక్రమంగా పట్టాలు చేయించుకుని పంచుకోవడం జరిగింది. ఈ అన్నిటిపైన తహసిల్దార్ దృష్టి పెట్టాలని సిపిఐ పార్టీ ప్రశ్నించడం జరిగింది. ఈ కార్యక్రమంలోమండల కార్యదర్శి పట్టణ కార్యదర్శి జి.రామదాసు, రాజు యాదవ్, సిపిఐ సహాయ కార్యదర్శి రమేష్ బాబు, రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు వెంకటరాముడు, మండల సహాయ కార్యదర్శి నరసింహయ్య, మహిళా సంఘం కార్యదర్శి మహమ్మదా, పట్టణ సహకార్యదర్శి నజీర్, సీనియర్ నాయకులు షఫీ, డానియల్, రామకృష్ణ, రసూల్ పాల్గొన్నారు.



# 'మిత్ర మండలి' నుండి 'కత్తందుకో జానకి' పాట విడుదల

## అమలాపురంలోని కిమ్స్ కాలేజ్ లో ఘనంగా గీతావిష్కరణ

బన్నీ వాస్ నూతన నిర్మాణ సంస్థ బి.వి.వర్క్స్ సమర్పణలో సప్త అశ్వ మీడియా వర్క్స్, వైరా ఎంటర్టైన్మెంట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 'మిత్ర మండలి'. అభిరుచి గల నిర్మాతలు కళ్యాణ్ మంతిన, భాను ప్రతాప, డా. విజయేందర్ రెడ్డి తీగల నిర్మిస్తున్నారు. ప్రియదర్శి, రాగ్ మయూర్, విష్ణు ఓయ్, ప్రసాద్ బెహరా ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రంతో సోషల్ మీడియా సంచలనం నిహారిక ఎన్.ఎం. తెలుగు తెరకు పరిచయమవుతున్నారు. నూతన దర్శకుడు విజయేందర్ ఎస్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవల విడుదలైన టీజర్ కు విశేష స్పందన లభించింది. ఈ చిత్రం అపరిమిత వినోదాన్ని అందించనుందనే నమ్మకాన్ని టీజర్ కలిగించింది. తాజాగా 'మిత్ర మండలి' నుంచి మొదటి గీతం 'కత్తందుకో జానకి'ని నిర్మాతలు విడుదల చేశారు. ఈ గీతావిష్కరణ కార్యక్రమం శనివారం(జూన్ 21) సాయంత్రం అమలాపురంలోని కిమ్స్ కాలేజ్ లో జరిగింది. రెబల్ స్టార్ కృష్ణంరాజు ఐకానిక్ డైలాగ్ 'కత్తందుకో జానకి'ని తీసుకొని, ఈ తరం మెచ్చేలా అద్భుతమైన పాటగా మలిచారు. ఆర్.ఆర్. ధృవన్ స్వరపరిచిన ఈ గీతం.. వినసొంపుగా, అందరూ సరదాగా పాడుకునేలా ఉంది. కాసర్ల శ్యామ్ మరోసారి తన కలం బలం చూపించారు. ఈ సరదా గీతాన్ని ఎంతో అందంగా, అర్థవంతంగా వ్రాశారు. ఇక రాహుల్ సిప్లిగంజ్ తన గాత్రంతో పాటకు మరింత జోష్ తీసుకొచ్చారు.'మిత్ర మండలి' మొదటి గీతం 'కత్తందుకో జానకి'కి అద్భుతమైన స్పందన లభిస్తోంది. ప్రధాన పాత్రధారులు ప్రియదర్శి, విష్ణు ఓయ్, రాగ్ మయూర్, ప్రసాద్ బెహరాల ప్రపంచాన్ని పరిచయం చేస్తూ గీతం సాగింది. ఓ వైపు యువత తమ అలవాట్లను చెప్పుకుంటుంటే, మరోవైపు తల్లిదండ్రులు వారిని తరుముతూ 'కత్తందుకో జానకి' అనడం ఆకట్టుకుంది.అమలాపురం కిమ్స్ కాలేజ్ లో జరిగిన 'కత్తందుకో జానకి' గీతావిష్కరణ వేడుకకు ముఖ్య అతిథిగా అమలాపురం ఎంపీ జి.ఎం. హరీష్ బాలయోగి హాజరయ్యారు. అలాగే కిమ్స్ చైర్మన్ చైతన్య రాజు, ఎండీ రవివర్మ ఈ వేడుకలో పాల్గొన్నారు. ఘనంగా జరిగిన ఈ కార్యక్రమంలో చిత్ర సమర్పకులు బన్నీ వాస్, నిర్మాతలు కళ్యాణ్ మంతిన, భాను ప్రతాప, డా. విజయేందర్ రెడ్డి తీగల, నటీనటులు ప్రియదర్శి, నిహారిక, రాగ్ మయూర్, విష్ణు ఓయ్, ప్రసాద్ బెహరా, దర్శకుడు విజయేందర్ ఎస్, సంగీత దర్శకుడు ఆర్.ఆర్. ధృవన్ తదితరులు సందడి చేశారు.

# 'అంచనాలను అందుకోలేకపోయాం..'



''థగ్ లైఫ్' చిత్రం ప్రేక్షకుల అంచనాలను అందుకోలేక పోయిం'దన్నారు మణిరత్నం. ఈ విషయంలో ఆడియన్స్‌కు క్షమాపణలు చెప్పారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆయన 'థగ్ లైఫ్' ఫలితంపై స్పందించారు. 'మా ఇద్దరి నుంచి మరో 'నాయకుడు'ను ఆశించిన వారికి నేను చెప్పగలిగేది ఒక్కటే. మమ్మల్ని క్షమించండి. ఆ సినిమా కంటే తక్కువ దాన్ని చేయడం మా ఉద్దేశం కాదు. అలాంటి ఆలోచన మాకెప్పుడూ లేదు.

అలా ఎలా చేయాలనుకుంటాం! మేం పూర్తిగా భిన్నమైనదాన్ని అందించాలనుకున్నాం. ఎక్కువ అంచనా వేయడంతో అనుకోని ఫలితాన్ని అందుకున్నాం. మేము అందించిన దానికంటే ఆడియన్స్ భిన్నంగా కోరుకున్నారని అర్థం చేసుకున్నా' అని అన్నారు. దాదాపు 37 ఏళ్ల తర్వాత కమల్‌హాసన్, మణిరత్నం కాంబోలో తెరకెక్కిన చిత్రమే 'థగ్ లైఫ్'. దీంతో ఈ సినిమాపై ప్రేక్షకులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. జూన్ 5న విడుదలైన ఈ సినిమా వాటిని అందుకోవడంలో విఫలమైంది.

## నటి మాళవిక మోహనన్ కు

# 'పర్సనాలిటీ ఆఫ్ ది ఇయర్' అవార్డ్



బ్యూటిఫుల్ టాలెంటెడ్ హీరోయిన్ మాళవిక మోహనన్ మరో ఘనత దక్కించుకుంది. ఆమె ముంబైలో జరిగిన ఐడబ్ల్యూఎంబజ్ డిజిటల్ అవార్డ్స్‌లో పర్సనాలిటీ ఆఫ్ ది ఇయర్‌గా అవార్డ్ దక్కించుకుంది. ఓటీటీ, వెబ్ ఎంటర్ టైన్ మెంట్ కు సంబంధించిన బిగ్గెస్ట్ అవార్డ్స్‌గా ఈ సంస్థకు పేరుంది. ఐడబ్ల్యూఎంబజ్ డిజిటల్ అవార్డ్స్ ఈవెంట్ లో రెడ్ కార్పెట్ పై నడిచిన మాళవిక మోహనన్ ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మాళవిక మోహనన్ ప్రస్తుతం ప్రభాస్ సరసన రాజా సాబ్ చిత్రంలో నటిస్తోంది.

ఈ సినిమాతో ఆమె టాలీవుడ్ లోకి గ్రాండ్ ఎంట్రీ ఇస్తోంది. రీసెంట్ గా రిలీజ్ చేసిన రాజా సాబ్ టీజర్ లో మాళవిక స్టన్నింగ్ లుక్స్ తో ఆకట్టుకుంది. ఈ సినిమాతో తెలుగు ఆడియెన్స్ కు మరింత దగ్గర కానుంది మాళవిక.



## బూమ్ బూమ్‌బుమ్రా ...

# ఐదు వికెట్లతో విజృంభణ

**ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్**
**465/10**
**భారత్ రెండో ఇన్నింగ్స్**
**90/2**

మూడో రోజు ముగిసిన ఆట బుమ్రా విజృంభించాడు. ఐదు వికెట్లతో మెరిసిన బుమ్రా.. లీడ్స్‌లో భారత్‌కు తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం అందించాడు. ఒలీ పోప్ (106), హ్యారీ బ్రూక్ (99) సహా టెయిలెండర్లు రాణించటంతో ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 465 పరుగులు చేసింది. టీమ్ ఇండియా తొలి ఇన్నింగ్స్‌లో 6 పరుగుల ఆధిక్యం సాధించింది.

**లీడ్స్ :** పేస్ దళపతి జశ్‌ప్రీత్ బుమ్రా (5/83) ఐదు వికెట్ల ప్రదర్శనతో నిప్పులు చెరిగాడు. టాప్ ఆర్డర్‌ను కకావికలం చేసిన బుమ్రా.. ఆఖర్లో టెయిలెండర్లను సైతం పెవిలియన్‌కు పంపాడు. ప్రసిద్ కృష్ణ (3/128), మహ్మద్ సిరాజ్ (2/122) సైతం వికెట్ల వేటలో బుమ్రాకు జతకలిశారు. దీంతో ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 100.4 ఓవర్లలో 465 పరుగులు చేసింది. ఇంగ్లాండ్ ఓపెనర్ ఒలీ పోప్ (106, 137 బంతుల్లో 14 ఫోర్లు), హ్యారీ బ్రూక్ (99, 112 బంతుల్లో 11 ఫోర్లు, 2 సిక్సులు) మెరుపు ఇన్నింగ్స్‌లతో కదం తొక్కారు. వికెట్ కీపర్ బ్యాటర్ జెమీ స్మిత్ (40, 52 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్), క్రిస్ వోక్స్ (38, 55 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సులు), బ్రైడన్ కార్స్ (22, 23 బంతుల్లో 4 ఫోర్లు) ధనాధన్ జోరు చూపించారు. టెయిలెండర్లు రాణించటంతో ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్‌లో లోటు 6 పరుగులకు కుదించుకుంది.

**బ్రూక్ మెరువగా.. :** యువ బ్యాటర్ హ్యారీ బ్రూక్ (99) దంచికొట్టాడు. 11 ఫోర్లు, 2 సిక్సర్లతో 112 బంతుల్లోనే 99 పరుగులు సాధించాడు. వన్డే తరహాలో పరుగులు పిండుకున్న బ్రూక్.. ఇంగ్లాండ్ స్కోరు వడివడిగా ముందుకు సాగించాడు. ఓవర్‌నైట్ సెంచరీ హీరో ఒలీ పోప్ (106) త్వరగా నిష్క్రమించినా.. కెప్టెన్ బెన్ స్టోక్స్ (20), వికెట్ కీపర్ జెమీ స్మిత్ (40), క్రిస్ వోక్స్ (38)తో కలిసి వరుసగా 51, 73, 49 పరుగుల భాగస్వామ్యాలు నిర్మించాడు. బజ్‌బాల్ షో చూపించిన బ్రూక్.. ఏడు ఫోర్లు, ఒక సిక్సర్‌తో 65 బంతుల్లోనే అర్థ సెంచరీ సాధించాడు. బ్రూక్ నిష్క్రమించినా.. ఇంగ్లాండ్ టెయిలెండర్లు పరుగుల వేట ఆపలేదు. క్రిస్ వోక్స్, జోశ్ టంగ్ (11) తొమ్మిదో వికెట్‌కు మరో 55 పరుగులు జోడించారు. దీంతో 100.4 ఓవర్ల లోనే ఇంగ్లాండ్ 465 పరుగులు చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో 6 పరుగుల ఆధిక్యం కోల్పోయింది. బుమ్రా (5/83) ఐదు వికెట్లతో మెరిశాడు. రెండో రోజు ఆటలోనే మూడు వికెట్లు పడగొట్టిన బుమ్రా.. మూడో రోజు ఇంగ్లాండ్ టెయిలెండర్ల కథ ముగించాడు. భారత ఫీల్డర్లు తరచుగా క్యాచ్‌లు నేలపాలు చేయడం



దెబ్బతీసింది. ఒలీ పోప్‌కు మూడుసార్లు జీవనదానం లభించగా.. హ్యారీ బ్రూక్ భారత మిస్ ఫీల్డింగ్‌తో లబ్ది పొందాడు. లేదంటే, టాప్ ఆర్డర్ వికెట్లతోనే ఐదు వికెట్ల ప్రదర్శన పూర్తి చేయాల్సిన బుమ్రా.. టెయిలెండర్ల వికెట్ల వరకు ఎదురుచూడాల్సి వచ్చింది. బుమ్రాకు మరో ఎండ్‌లో బ్యాటర్లపై ఒత్తిడి పెంచే పేసర్ కరువయ్యాడు. నాల్గో పేసర్ శార్దుల్ ఠాకూర్ ఆరు ఓవర్లలో 38 పరుగులు ఇచ్చి ఏమాత్రం ప్రభావం చూపలేకపోయాడు. ప్రసిద్ కృష్ణ మూడు వికెట్లు పడగొట్టగా.. మహ్మద్ సిరాజ్ రెండు వికెట్లు తీసుకున్నాడు. రవీంద్ర జడేజా, శార్దుల్ ఠాకూర్‌కు వికెట్లు దక్కలేదు.

**స్కోరు వివరాలు :**

భారత్ తొలి ఇన్నింగ్స్ : 471/10

ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్ : క్రాలీ (సి) నాయర్ (బి) బుమ్రా 4, డకెట్ (బి) బుమ్రా 62, పోప్ (సి) పంత్ (బి) ప్రసిద్ 106, రూట్ (సి) నాయర్ (బి) బుమ్రా 28, బ్రూక్ (సి) ఠాకూర్ (బి) ప్రసిద్ 99, స్టోక్స్ (సి) పంత్ (బి) సిరాజ్ 20, స్మిత్ (సి) సాయి (బి) ప్రసిద్ 40, వోక్స్ (బి) బుమ్రా 38, కార్స్ (బి) సిరాజ్ 22, టంగ్ (బి) బుమ్రా 11, బషీర్ నాటౌట్ 1, ఎక్స్‌ట్రాలు : 34, మొత్తం : (100.4 ఓవర్లలో ఆలౌట్) 465.

**వికెట్ల పతనం :** 1-4, 2-126, 3-206, 4-225, 5-276, 6-349, 7-398, 8-453, 9-460, 10-465.

**బౌలింగ్ :** బుమ్రా 24.4-5-83-5, సిరాజ్ 27-0-122-2, ప్రసిద్ 20-0-128-3, జడేజా 23-4-68-0, ఠాకూర్ 6-0-38-0.

## టీ20 ప్రపంచ కప్ 2026కు

# అర్హత సాధించిన కెనడా



కింగ్ సిటీ : టీ20 ప్రపంచ కప్ 2026కు కెనడా జట్టు అర్హత సాధించింది. కింగ్ సిటీ వేదికగా జరిగిన అమెరికాస్ క్వాలిఫైయర్‌లో బహామాస్ పై7 వికెట్ల తేడాతో విజయం సాధిం చిన కెనడా.. వరల్డ్‌కప్ బెర్త్‌ను ఖారారు చేసుకుంది. పొట్టి ప్రపంపకప్‌నకు కెనడా క్వాలిఫై కావడం ఇదే రెండో సారి. మెరికాస్ క్వాలిఫైయర్‌లో భాగంగా ఇప్పటివరకు ఆడిన 5 మ్యాచ్‌లోనూ విజయం సాధించిన కెనడా.. పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచింది. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన బహామాస్ కేవలం 57 పరుగులకే ఆలౌటైంది. కెనడా బౌలర్లలో కలీం సానా, శివమ్ శర్మ తలా మూడు వికెట్లు పడగొట్టి ప్రత్యర్థి పతనాన్ని శాసించగా.. అన్ష్ పటేల్ రెండు వికెట్లు సాధించారు. అనంతరం 58 పరుగుల లక్ష్యాన్ని కెనడా కేవలం 5.3 ఓవర్లలోనే మూడు వికెట్లు కోల్పోయి చేధించింది. కెనడా బ్యాటర్లలో దిల్‌ప్రీత్ బజ్వా(36) అజేయంగా నిలిచి మ్యాచ్‌ను ముగించాడు. 13వ జట్టుగా..2026టీ20 వరల్డ్ కప్‌లో20జట్లు బరిలోకి దిగనున్నాయి.

ఈ మెగా టోర్నీ కోసం ఐసీసీ ఇప్పటికే 12 జట్లకు నేరుగా అర్హత కల్పించింది. ఆతిథ్య దేశ హెూదాలో భారత్, శ్రీలంక క్వాలిఫై కాగా.. టీ20 వరల్డ్‌కప్-2024 టాప్-8లో నిలిచిన జట్లు ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, ఇంగ్లాండ్, అఫ్గానిస్తాన్, దక్షిణాఫ్రికా, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా, వెస్టిండీస్ నేరుగా అర్హత సాధించాయి.

## సుపరిపాలనలో తొలి అడుగు

**- వేదికపై రాష్ట్ర మంత్రి మండిపల్లి**



**రాయచోటి - సూర్య వాస్తవం, జూన్ 23:** రాష్ట్రంలో సుపరిపాలన అందించడమే లక్ష్యంగా ఏపీ ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఏపీలో కూటమి పాలనకు ఏడాది పూర్తయిన సందర్భంగా 'సుపరి పాలనలో తొలి అడుగు' పేరిట అమరావతిలో సోమవారం ప్రత్యేక సదస్సును నిర్వహించారు. రాజధాని అమరావతిలోని సచివాలయం వెనుక భాగంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదిక ఈ కార్యక్రమానికి వేదికైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ సదస్సుకు అధ్యక్షత వహించారు. ఈ సదస్సు ద్వారా గత ఏడాది కాలంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించడం తోపాటు, భవిష్యత్తు కార్యాచరణ, రెండో ఏడాది లక్ష్యాలపై విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ పలువురు ఉన్నతాధికారుల సమక్షంలో మంత్రి శ్యాం ప్రసాద్ రెడ్డి ఆయన అభిప్రాయాలు వెల్లడించాని ఒక ప్రకటనలో తెలిపారు.

## మెగా జాబ్ మేళా పత్రాన్ని ఆవిష్కరించిన డి.ఆర్.ఓ మధుసూధన్ రావు

**- విశ్వహిత డిగ్రీ కళాశాల, మదనపల్లెలో జూన్ 27 న మెగా జాబ్ మేళా**




**రాయచోటి - సూర్య వాస్తవం, జూన్ 23:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఏపీ ఎస్ ఎస్ డి సి) ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా పరిధిలోని మదనపల్లె లో ఉన్న విశ్వహిత డిగ్రీ కళాశాల నందు ఉద్యోగ మేళ నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి దాసరి నాగార్జున సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఉద్యోగ మేళ ఈ నెల 27 వ (శుక్ర వారము ) తేదిన నిర్వహిస్తున్నారు. కావున జిల్లాలోని ఆసక్తి, ఉన్నటువంటి యువతీ యువకులు ఈ క్రింది ఉద్యోగ మెళను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి తెలియజేసారు. **ఉద్యోగ మేళ జరుగు ప్రదేశం :** 2025 జూన్ 27 న విశ్వహిత డిగ్రీ కళాశాల, చిత్తూర్ రోడ్డు, మదనపల్లె, అన్నమయ్య జిల్లా. ఆసక్తిగల అభ్యర్థులు క్రింద తెలుపబడిన లింక్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోగలరు. **రిజిస్ట్రేషన్ లింక్:** https://naipunyam.ap.gov.in/user-registration మరిన్ని వివరములకు 6301612761, 9553202509, 9741432931, 8897776368 పై నంబర్లను సంప్రదించాలని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అనారోగ్యంతో పాత్రికేయుడు మృతి



**హిందూపురం - సూర్యవాస్తవం, జూన్ 23:** పట్టణం లోని సీపీఐ కాలనీలో నివాసమున్న జావిద్(50) అనే పాత్రికేయుడు బ్రెయిన్ స్ట్రోక్తో మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈయన కొంతకాలంగా సూర్య వాస్తవం దినపత్రికలో పనిచేస్తున్నారు. అయితే రెండు నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ బెంగళూరులోని ఆసుపత్రిలో చికిత్స పొందు తుండే వాడు. అయితే నాలుగు రోజుల క్రితం ఉన్నట్టుండి బ్రెయిన్ స్ట్రోక్, హార్ట్ స్ట్రోక్ రావడంతో కుటుంబ సభ్యులో బెంగళూరులోని ఓ ఆసుపత్రికి తరలించారు. ఆదివారం సాయంత్రం మృతిచెందాడు. మృతునికి భార్య, కుమారుడు, ఇద్దరు కుమార్తెలున్నారు ఉన్నారు. ఈయన మృతిపట్ల పాత్రికేయులు, పలుపార్టీల నాయకులు సంతాపం తెలిపారు.


## జగన్నాథ రథయాత్ర బ్రోచర్లు విడుదల




**హిందూపురం - సూర్యవాస్తవం, జూన్ 23:** హిందూపురం ఇస్కాన్ కమిటీ సభ్యులు మాధవ ప్రభు ఆధ్వర్యంలో ఈ నెల 27 న నిర్వహించి జగన్నాథ రథయాత్ర బ్రోచర్లు విడుదల చేశారు. హిందూపురం ప్రెస్క్లబ్లో మాధవ ప్రభు, మంచాల మారుతి, పామిశెట్టి శేఖర్ మాట్లాడుతూ, 27 న మధ్యాహ్నం మూడు గంటలకు ముద్దిరెడ్డిపల్లి చౌడేశ్వరి కళ్యాణ మండపం నుండి జగన్నాథ రథయాత్ర ప్రారంభమవు తుందన్నారు. రథయాత్ర వాసవీ ధర్మశాల వరకు కొనసాగుతుందన్నారు. ఈ సందర్భంగా నిర్వహించే ప్రత్యేక పూజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.

## మార్కెట్ యార్డ్ ఛైర్మన్‌కు సన్మానం

**- రైతులకు అన్ని అందుబాటులో తీసుకురావాలి : ప్రతాప్ రెడ్డి**



**రాయదుర్గం - సూర్యవాస్తవం, జూన్ 23:** రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత రెడ్డిని రాయదుర్గం బీసీవై పార్టీ ఇంచార్జ్ గౌని ప్రతాప్ రెడ్డి సోమవారం మార్కెట్ యార్డ్ చైర్మన్ సాంబార్లో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా గౌని ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మార్కెట్‌యార్డ్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మర్యాదపూర్వకంగా కలిసి ఆయన సన్మానించమన్నారు. రాయదుర్గం నియోజకవర్గం లోని మార్కెట్ యార్డ్ కు వస్తున్న రైతులకు, విశ్రాంతి భవనాలు నిర్మాణాలు చేపట్టాలని ఆయన కోరారు. చైర్మన్ దృష్టికి రైతులు తెచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించి రైతులకు అండగా నిలబడాలని మార్కెట్ యార్డ్ చైర్మన్ కు గౌని ప్రతాప్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అనంతరం మార్కెట్ యార్డ్ చైర్మన్ మాట్లాడుతూ రైతుల కోసం 15 షాపింగ్ కాంప్లెక్స్‌లు త్వరలో నిర్మిస్తామన్నారు. రైతులకు అండగా మార్కెట్ యార్డ్ చైర్మన్ పాటుపడుతున్న శ్రమకు నియోజకవర్గ ప్రజలు రైతులు అండగా ఉంటామని బీసీవై రాయదుర్గం నియోజకవర్గం ఇంచార్జ్ గౌని ప్రతాప్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గవని ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొని మార్కెట్ యార్డ్ చైర్మన్ సన్మానించారు.

# అన్నమయ్య జిల్లా డిఎమ్‌హెచ్‌ఓగా లక్ష్మీనరసయ్య



**అన్నమయ్య బ్యూరో - సూర్యవాస్తవం, జూన్ 23:** అన్నమయ్య జిల్లా నూతన జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి గా డాక్టర్ లక్ష్మీనరసయ్య సోమవారం భాద్యతలు స్వీకరించారు. ఈ సంవత్సరము మార్చి నెలలో డాక్టర్ కొండయ్య పదవీ విరమణ చేయడం వలన అన్నమయ్య జిల్లా డి.ఎమ్.హెచ్.ఓ.గా డి.ఐ.ఓ డాక్టర్ ఉషశ్రీ జూన్ 22 వ తేదీ వరకు పూర్తి స్థాయిలో డి.ఎమ్.హెచ్.ఓ.గా విధులు నిర్వహించడం జరిగింది. 2025 సంవత్సరము సాదారణ బదిలీలలో భాగంగా డాక్టర్ లక్ష్మీనరసయ్య అన్నమయ్య జిల్లా డి.ఎమ్.హెచ్.గా రాయచోటికి బదిలీ అయ్యారు. కర్నూలు ప్రాంతీయ శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్‌గా ఉన్న డాక్టర్ లక్ష్మీనరసయ్య బదిలీ పై వచ్చారు. గతంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మహల్, ఎర్రకోటపల్లి, పిహెచ్.సి.లలో వైద్యాధికారి గా, మదనపల్లి, తంబళ్లపల్లి క్లస్టర్ డిప్యూటీ డి.ఎమ్.హెచ్.ఓగా మదనపల్లి జిల్లా ఆస్పత్రి ఆర్.ఎమ్.ఓ.గా విధులు నిర్వహిస్తు పదోన్నతిపై కర్నూల్ ఆర్.టి.సి. ప్రిన్సిపాల్‌గా వెళ్లారు. ఈ సందర్భంగా డి.ఎమ్.హెచ్.ఓ. డాక్టర్ లక్ష్మీనరసయ్య మాట్లాడుతు జిల్లా కలెక్టర్ వారి ఆదేసానుసారం, కలెక్టర్ వారి ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రోగ్రామ్ ఆఫీసర్స్, మెడికల్ ఆఫీసర్స్, వైద్య ఆరోగ్య సిబ్బంది, యూనియన్లు, పాత్రికేయుల సహకారంతో అన్నమయ్య జిల్లాను వైద్య, ఆరోగ్యశాఖ అన్ని ఇండికెటర్లలో మొదటి స్థానంలో ఉండేందుకు కృషి చేస్తానని ఇందుకు సిబ్బంది అందరూ సహాయసహకారాలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా నూతన డి.ఎమ్.హెచ్.ఓ ను కార్యాలయంలో ప్రోగ్రామ్ అధికారులు, కార్యాలయ సిబ్బంది, యూనియన్ ప్రతినిధులు, ఆరోగ్య సిబ్బంది కలిసి అభినందనలు తెలిపారు.

# ఎక్సైజ్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డిప్యూటీ కమిషనర్

**- కర్ణాటక మద్యం అమ్మితే పీడీ యాక్ట్ కేసులు పెడతాం కమిషనర్ : నాగ మద్దయ్య**





**రాయదుర్గం - సూర్యవాస్తవం, జూన్ 23:** రాయదుర్గం పట్టణంలోని ఎక్స్చేంజ్ ప్రోహిబిషన్ స్టేషన్ ను అనంతపురం ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య సోమవారం తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలకు, ఎక్సైజ్ పాలసీ నిబంధనలకు విరుద్ధంగా కర్ణాటక మద్యం అక్రమంగా తరలించిన, అమ్మిన వారిపై క్రిమినల్ కేసులతో పాటు పీడీ యాక్ట్ కేసులు పెడతామని అనంతపురం ఎక్సైజ్ కమిషనర్ నాగమద్దయ్య అన్నారు. రాయదుర్గం ప్రోహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ ను తనిఖీ చేసి రివ్యూ చేయడమైనది. నవోదయం 2.0, అక్రమ కర్ణాటక మద్యం నిరోధానికి తీసుకోవాల్సిన చర్యలు, కర్ణాటక మద్యం సరఫరాదారులపై పిడి ఆక్ట్ ప్రయోగము, జిల్లా బహిష్కరణకు చర్యలు తీసుకోవాలని సూచించడం అయినది. రాయదుర్గం ప్రోహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మద్యం షాపులను తనిఖీ చేసి సూచనలు చేయడమైనది సమయపాలన, నిర్దేశిత ఎమ్మార్పీ ధరలు పాటించాలని సూచించడం అయినది. అదేవిధంగా ఓబులాపురం చెక్పోస్టును తనిఖీ చేసి తనిఖీ క్రమ పద్ధతిలో చేయాలని కర్ణాటక నుంచి వచ్చే ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని ఆదేశించడం అయినది. అనంతరం రాయదుర్గం ఎక్స్చేంజ్ పరిధిలోని కొత్తగా రీనాటిఫికేషన్ ఇచ్చిన రెండు గీత కార్మికుల కులాలకు షాపులను ఆసక్తి గలవారు ఆన్లైన్ ద్వారా అప్లై పద్ధతిలో చేసుకోవాలని ఆయన సూచించారు. పెండింగ్ లో ఉన్న ఇన్వెస్ట్ గేషన్ కేసులు త్వరలో ముగించాలని, గ్రేవ్ క్రైమ్ కేసులను విచారించి పూర్తి చేసి చర్చి దాఖలు చేయవలసిందిగా అధికారులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఫోర్స్మెంట్ AES శ్రీ రామ్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రాయదుర్గం మహేష్ కుమార్, సిబ్బంది ఉన్నారు.

# డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి



**రాయదుర్గం - సూర్యవాస్తవం, జూన్ 23:** డాక్టర్ శాంప్రసాద్ రాయదుర్గం పట్టణంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో డా.శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ నిర్వహించాము. జోహార్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ భారతదేశ ఐకృత, సమగ్రత కోసం తన ప్రాణాలను అర్పించిన నిజమైన దేశభక్తుడు డా.శ్యామ ప్రసాద్ ముఖర్జీ, దేశంలో రెండు రాజ్యాంగాలు రెండు జెండాలు ఇద్దరు ప్రధానులు ఒక దేశంలో ఉండరాదని ఆర్టికల్ 370 ని వెంటనే రద్దు చేయాలని ఉద్యమ క్రమంలో 1953 జూన్ 23 తేదీన బలిదాన్ కావడం జరిగింది. గొప్ప జాతీయవాద నాయకుడు భారతీయ జనసంఘ పార్టీ వ్యవస్థాపకులు డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఆ మహానీయుడి చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి, ఆయన కలలుకన్నా ఏక్ బారత్, శ్రేష్టభారత్ స్మరించుకుంటూ వారికి శతకోటి వందనాలను అర్పించినాము. భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి పిలుపుమేరకు పర్యావరణ పరిరక్షణ, అమ్మకు వందనం కార్యక్రమంలో భాగంగా నాయకులు కార్యకర్తలందరూ మొక్కలు నాటే కార్యక్రమం పాల్గొని మొక్కలు నాటాము. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బిజెపి నాయకులు కాపు రామచంద్రారెడ్డి, రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యురాలు జింక వసుంధర, సీనియర్ నాయకులు పట్టణ మాజీ అధ్యక్షులు వడే. అంబాజీరావు, అసెంబ్లీ కో కన్వీనర్ శివశంకర్, ప్రధాన కార్యదర్శి ప్రకాష్, పవన్, శంకర్, ముదిగల్‌శంకర్, పూజారి నాగరాజు, గుమ్మగట్ట మండల సీనియర్ నాయకులు హరిప్రసాద్, మిట్ట రామన్న, హీరేహల్ మండల అధ్యక్షుడు ఆంజనేయులు, కార్యకర్తలు పాల్గొని విజయవంత చేసినారు.

# కారూరులో సిఐటియు గ్రామీణ శ్రామికుల సర్వే



**నాయుడుపేట - సూర్యవాస్తవం, జూన్ 23:** ఓజీలి మండలం అత్తివరం పంచాయతీ కారూరు గ్రామంలో సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో గ్రామీణ శ్రామికుల నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి శివకవి ముకుంద మాట్లాడుతూ కారూరు గ్రామ నిరుపేద ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని అన్నారు. ఉపాధి హామీ పనులు చేస్తున్న వారికి ఏడు వారాల నుండి డబ్బులు రావడం లేదన్నారు. కాక కారూరు గ్రామ ప్రజలకు ఉపాధి హామీ క్షేత్రస్థాయి సిబ్బంది రోజువారీ కూలీ వివరాలు తెలియజేయడం లేదన్నారు. ఉపాధి హామీ కూలీల వివరాలు అడిగిన వారిని పనికి పిలవడం లేదని వాపోయారు. కారూరు గ్రామ ప్రజలు రేషన్ బియ్యం కోసం నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న అత్తివరం వెళ్లి తెచ్చుకోవడం చాలా కష్టంగా ఉందన్నారు. కారూరు ప్రాంతంలో ఉన్న కొన్ని పరిశ్రమల నుండి విడుదలయ్యే పొల్యూషన్ కారణంగా కారూరు గ్రామ ప్రజలు వ్యాధులు బారిన పడుతున్నారని తెలియజేశారు. ఓజిలి మండలంలో ఉన్న రెవెన్యూ అధికారులు కారూరు గ్రామం పై దృష్టి పెట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మండల అధికారులు కారూరు గ్రామ సమస్యలు పరిశీలించి వెంటనే వారికి న్యాయం చేయాలని, లేని పక్షంలో పోరాటాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం రవి, చనగ చిన్నయ్య, ఎస్.కె అబ్దుల్లా, ఎస్.కె దిలీప్, టి పోలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నా భర్తకు పింఛను ఇప్పించండయ్యా..!

**- సాయం కోసం గ్రీవెన్స్‌డేలో భార్య వినతి**



**మదనపల్లి - సూర్య వాస్తవం, జూన్ 23:** కాళ్లు, చేతులు పడిపోయి పక్షవాతంతో బాధ పడుతున్న భర్తను వెంట తీసుకుని ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ఏడా దన్నర కాలంగా పెన్షన్ కోసం తిరుగుతున్నా. అధికారులకు, నాయకులు పట్టించుకోవడం లేదని మదన పల్లె బసినికొండలో కాపురం ఉంటున్న పక్షవాత రోగి చంద్ర భార్య రేణుక కన్నీటి పర్యంతమైంది. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం స్థానిక సబ్ కలెక్టరేట్లో జరిగింది. సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ అందుబాటులో లేకపోవడంతో ఏవో నిర్మలదేవి డివిజన్ నలుమూలల నుంచి వచ్చిన వారి చెంత అర్జీలను స్వీకరించింది. ఈ సందర్భంగా ఏవో కు రేణుక దంపతులు పెన్షన్ మంజూరు చేయాలని అర్జీ సమర్పించారు. ఏడాదిన్నర కాలంగా ఆఫీసుల చుట్టూ తిరుగుతున్న రేపు మాపంటూ కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. సదరన్ సర్టిఫికెట్ ఇస్తే నా భర్తకు పెన్షన్ మంజూరు అవుతుందని అందరూ అంటున్నారు. సదరం ఆఫీస్ కు వెళితే ఇంకా సైట్ ఓపెన్ కాలేదని వారు చెబుతున్నారు. కూలి చేస్తేనే నా ఇద్దరు చిన్న బిడ్డలతో పాటు మాటలు రాని, నడవలేని స్థితిలో ఉన్న నా భర్తకు ఆరోజు పూట గడుస్తుంది. లేకుంటే రోజంతా ఇంటిల్లపాది పస్తులతో కాలం వెలదీయాల్సి ఉందని రేణుక కన్నీటి పర్వంతమైంది. ఎవరైనా దాతలు ముందుకు వచ్చి తనకు ఆర్థిక సాయం అందించి ఆదు కోవాలని చేతులెత్తి ప్రాధేయ పడుతోంది. సాయం చేయాలనుకున్న వారు ఫోన్ నెంబర్ 9177766959 ను సంప్రదించగలరు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (FOUNDER -N.ARIF ALI )